సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సూర్య 19వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 26 డిసెంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 66
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi






అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం షష్ఠి ఉ.10.05, పూర్వాభాద్ర తె.5.55, వర్జ్యం మ.12.36 నుంచి 2.11 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.32 నుంచి 9.16 వరకు తిరిగి మ.12.12 నుంచి 12.56 వరకు

### వాజ్‌పేయి సంస్కరణలే

# దేశాభివృద్ధికి కేంద్ర బిందువు





2 లో

- భారతీయుల గుండెల్లో వాజ్‌పేయి చిరస్థాయిగా నిలుస్తారు
- ఎన్టీఆర్, వాజ్‌పేయి ఎప్పుడూ గుర్తుండేలా స్మృతివనాల అభివృద్ధి
- సంపద సృష్టి పీపీపీ ద్వారానే సాధ్యమని 30 ఏళ్లుగా నిరూపితం
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే జైల్లో వేస్తామనే వారిని ఏమనాలి.?
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి యాత్ర అగదు
- వాజ్‌పేయి లాంటి మహోన్నత వ్యక్తులతో రాజకీయం చేశాను... ఇప్పుడు చిల్లర వ్యక్తులతో చేయాల్సి వస్తోంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రాజధానిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- వాజ్ పేయి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణ

### అన్ని రంగాల్లో ప్రేరణ

# వాజ్‌పేయ్


2 లో

- 15 అడుగుల అటల్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- సుపరిపాలన దినోత్సవం పేరుతో బహిరంగ సభ
- అమెరికా ఆక్షంలు విధించినా పట్టించుకోని ఘనత అటల్‌ది
- గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్దపీట వేసిన ప్రధాని
- ఈ ప్రదేశం అటల్ బిహారీ వాజ్ పేయి స్మృతి వనంగా తీర్చిదిద్దుతాం
- కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

### ఎన్ కౌంటర్లో నలుగురు మావోయిస్టులు మృతి

2 లో

- రూ.కోటి రివార్డు ఉన్న టాప్ లీడర్ గణేశ్ హతం
- ఆయుధాలను స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం బలగాల గాలింపు

### మాజీ ప్రధాని వాజ్‌పేయికి

## తెలంగాణ గవర్నర్ నివాళి


3 లో

సికింద్రాబాద్‌లోని వాజ్‌పేయి పార్క్‌లో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం నాడు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### 'ఆర్టికల్ 370' రద్దు

## బీజేపీకి గర్వకారణం


6 లో

- లఖ్‌నవూలో ప్రేరణస్థల్ ప్రారంభించిన ప్రధాని మోడీ
- శ్యామాప్రసాద్, దీన్‌దయాల్, వాజ్‌పేయిూ విగ్రహాలతో ప్రేరణస్థల్
- భారతమాత విగ్రహానికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ అనుసరించిన విధానాలపై ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ మహనీయులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆర్టికల్ 370 గోడను కూల్చడం బీజేపీకి గర్వకారణమన్నారు. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన మంచి పనులన్నీ ఒకే కుటుంబానికి ఆపాదించారని విమర్శించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో రాష్ట్రీయ ప్రేరణస్థల్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.

# భూ భారతి అప్డేడ్ వెర్షన్

- ఇక అన్ని భూ సేవలు ఒకేచోట
- పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్న భూ భారతి పోర్టల్
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా కొత్తగా రూపాంతరం చెందుతున్న వెబ్సైట్
- ఒకేచోట రిజిస్ట్రేషన్లు, సర్వే, రెవెన్యూ శాఖల సమాచారం



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### వైద్యారోగ్య రంగంలో పీపీపీ అవకాశాలను

## రాష్ట్రాలు విరివిగా వాడుకోవాలి


2 లో

- ప్రాజెక్టు వ్యయంలో 80 శాతం, నిర్వహణ ఖర్చులో 50 శాతం విజయబ్ సహాయం
- పీపీపీతో 7 రకాల ప్రయోజనాలు
- ప్రభుత్వ లక్ష్యాల సాధనకు పీపీపీ దోహదం
- వైద్య కళాశాలలు, మౌలిక వసతులు, సేవల నాణ్యత పెంపునకు భారీ అవకాశాలు
- మూడేళ్లలో చేపట్టే ప్రాజెక్టులను వెంటనే రూపొందించాలి
- కేంద్రంతో సమన్వయం కోసం ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయండి
- మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి సుదీర్ఘ లేఖ

వివరాలు-3లో

### మాజీ ప్రధాని అటల్ జీ

## ఆదర్శప్రాయుడు


3 లో

- కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి
- అటల్ అటల్ చింతనాంజలి చిత్ర ప్రదర్శన
- ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షు ఎన్ రామచందర్ రావు

భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ వాజ్ పాయ్ ఆదర్శ నాయకుడని కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. గురువారం అటల్ స్మృతి వర్ష్ సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన నిఅటల్ చింతనాంజలి చిత్ర ప్రదర్శనను విక్షించారు.

### ఎల్‌వీఎం3-ఎం6

# విజయవంతం


6 లో

- ప్రధాని మోడీ హర్షం
- భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు అభినందనలు
- భారతదేశ హెవీ-లిఫ్ట్ ప్రయోగ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన ఎల్‌వీఎం




# భూ భారతి అప్డేడ్ వెర్షన్

● ఇక అన్ని భూ సేవలు ఒకేచోట ● పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్న భూ భారతి పోర్టల్ ● కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా కొత్తగా రూపాంతరం చెందుతున్న వెబ్సైట్ ● ఒకేచోట రిజిస్ట్రేషన్లు, సర్వే, రెవెన్యూ శాఖల సమాచారం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో భూ భారతి' అప్గ్రేడ్ వెర్షన్ తో కొత్త పుంతలు తొక్కబోతోంది. సాగు భూమికి సంబంధించి వ్యవసాయేతర అవసరాలకు అనుమతి పొందకుండా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వద్ద రిజిస్ట్రేషన్కు వెళ్తే ఇక విషయం ఇట్టే తెలిసిపోనుంది. మనకు ఏదైనా భూ సర్వే అవసరమైతే ఆ సమాచారం ఆన్లైన్లోనే ఇక పొందడానికి మార్గం సుగమం కానుంది. నక్షా, సర్వే పటాలు అందుబాటులోకి రానున్నాయి. ఇక స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ, భూమి కొలతల దస్త్రాల నిర్వహణ శాఖ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమాచారం సులువుగానే పొందవచ్చు. ఈ మూడు సేవలకు మూడు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయడానికి అడ్డుకట్ట పడనుంది. జనవరి నుంచి రెవెన్యూ శాఖ అందుబాటులోకి తీసుకురానున్న పూర్తిస్థాయి భూ భారతి పోర్టల్ ఇక బహుళ ప్రయోజనకారిగా మారబోతుంది. దీనికి సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే దాదాపు కొలిక్కి రాగా, కొన్నిరోజులు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నట్లు సమాచారం. ఇప్పుడున్న భూ భారతి పోర్టల్లో కేవలం సాగుభూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు మాత్రమే వెసులుబాటు ఉండగా, ఇప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మాత్రం మరెన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయి.

**భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే :** స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ (కార్డ్) ద్వారా అందించే సేవలన్నీ ఈ పోర్టల్ నుంచే పొందవచ్చు. స్థిరాస్తులకు సంబంధించిన స్లాట్ నమోదు చేసుకోవడం, ఈసీలు పొందడం, సర్టిఫైడ్ డాక్యుమెంట్లు పొందడం లాంటి సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఏదైనా సర్వే పటం కావాలంటే భూమి కొలతలు, భూ దస్త్రాల నిర్వహణ శాఖకు దరఖాస్తు చేసుకునే పని ఉండదు. ఇక నేరుగా భూ భారతి పోర్టల్ను ఆశ్రయించవచ్చు. ప్రభుత్వ భూములకు (నిషేధిత జాబితాలోని 22ఏ) రిజిస్ట్రేషన్లు కాకుండా అరికట్టడానికి వీలు ఉంటుంది. భూముల సర్వే, సరిహద్దు వివాదాలపై స్పష్టత కోరవచ్చును. అటవీ, రెవెన్యూ, వక్ఫ్ , దేవాదాయ తదితర ప్రభుత్వ భూములతో సరిహద్దు సమస్యల వివరాలు కూడా ఈ పోర్టల్లో పొందవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా ఇది ఉపయోగపడనుంది. జనవరిలో భూ యజమానులకు జారీ చేయనున్న తాత్కాలిక భూధార్తో భూ సంబంధిత సమగ్రమైన సేవలు ఈ పోర్టల్ ద్వారా అందుబాటులోకి రానుంది. బ్యాంకు రుణాలు, తాకట్టు, వ్యవసాయ సంబంధిత అవసరాలకు యాజమాన్య హక్కుల పరిశీలన కూడా ఈ పోర్టల్ ద్వారా జరగనుంది. నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) రూపొందిస్తున్న ఈ పోర్టల్ చివరి దశకు చేరుకుంది. ఇంకా కొన్ని రోజుల్లోనే వినియోగంలోకి రానుంది. పూర్తిస్థాయి పోర్టల్తో ఇంతవరకు వేర్వేరుగా అమలు అవుతున్న భూములకు సంబంధించిన అన్ని సేవలు ఒకే వేదికపై లభ్యం కానున్నాయి. భూ భారతి పోర్టల్లో అన్ని భూ విషయాలు : సాగుభూమికి సంబంధించిన సమాచారం, వ్యవసాయేతర భూమికి చెందిన సమాచారం, భూ సర్వే, మీ భూమి ఎవరి పేరు మీద ఉంది అనే విషయాలు తెలియాలంటే ఇకపై రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. అలాగే 'మీ సేవ'ల చుట్టూ కూడా ప్రదక్షణలు చేయాల్సిన పరిస్థితే రాదు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పోర్టల్ను తీసుకువచ్చింది. ఈ పోర్టల్లో ఇంటి వద్ద నుంచే మీ భూమికి సంబంధించిన విలువైన సమాచారాన్ని తెలుసుకోవచ్చు. మీ భూమికి సంబంధించి ఏ అధికారికి మీ చేతులు తడుపుకోవాల్సిన పనే ఉండదు. తొలగనున్న భూ సమస్యలు : రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్ను భూ భారతి పోర్టల్గా తీసుకువచ్చారు. అయితే ఇక్కడ కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. వెంచర్లు, ప్లాట్లుగా మారుతున్న భూములను వెంటనే సాగు భూముల జాబితా నుంచి తప్పించకపోవడంతో కొనుగోలు చేసిన యజమానులు నానా అవస్థలు పడుతున్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల మధ్య సమన్వయం లోపం కూడా దీనికి ఒక కారణంగా చెప్పవచ్చు. అందుకే ఇప్పుడు ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి భూ భారతి పోర్టల్ను అప్గ్రేడ్ చేస్తున్నారు.

## మనోళ్లే ద్రోహం చేశారు..

**పార్టీ నేతలపై మంత్రి వివేక్ ఆరోపణ**

**సొంతపార్టీ వారైనా వదిలేది లేదని స్పష్టీకరణ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పంచాయతీ ఎన్నికల్లో కొందరు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేశారని మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక ఆరోపణలు చేశారు. పార్టీ నేతలైనప్పటికీ అక్రమార్కులకు అండగా నిలిచారని అన్నారు. అధికారులు, పోలీసులు వారికి వత్తాసు పలకడం ఆపాలని హితవు పలికారు. లేదంటే చర్యలు తప్పవు మంత్రి వివేక్ హెచ్చరించారు. చెన్నూర్లో ఇసుక మాఫియాకు చోటు లేదు.. సొంతపార్టీ వారైనా వదిలేది లేదని స్ట్రాంగ్ కామెంట్స్ చేశారు. అందరి లెక్కలు తేలుస్తా మంత్రి వివేక్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం నాడు మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులను కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సోలార్ విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చెన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# మంత్రుల బాగోతం బయట పెడతాం

● కేసీఆర్పై సీఎం విమర్శ తప్పు ● సీఎం పదవిలో ఉంటూ అట్లాంటి భాష వాడటం సరికాదు ● తెలంగాణ ప్రజలు సీఎం వ్యాఖ్యలపై చర్చిస్తున్నారు ● కేసీఆర్ కుటుంబం కంటే పెద్ద శని తెలంగాణలో లేదు ● తెలంగాణను సర్వనాశనం చేసిన కుటుంబం కేసీఆర్దే ● ప్రజలు గమనించే కేసీఆర్ను ఫాంహౌజ్ కే పరిమితం చేశారు ● తెలంగాణ వచ్చినంక కేసీఆర్ కుటుంబం తప్ప ఇంకొకరు బాగుపడలేదు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేవంత్ రెడ్డి సీఎం స్థాయిలో ఉండి మాజీ సీఎం కేసీఆర్ పై వ్యాఖ్య సరికావని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందంటే ముమ్మాటికీ దోషి కేసీఆరే అని అన్నారు. 575 టీఎంసీలకు గాను 299 టీఎంసీ చా అని అంగీకరించిన వ్యక్తి కేసీఆరే అని అన్నారు. అపెక్స్ కమిటీ సమావేశంలో నాటి సీఎం జగన్మోహన్ రెడ్డే ఈ విషయం చెప్పారని, దీనిపై అవసరమైతే నాటి ఒప్పందాలను బయటపెట్టేందుకు సిద్ధం అని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధు ఇవ్వకపోవడం సిగ్గు చేటు అని ఆయన అన్నారు. ఒక్కో పంచాయతీకి రూ.5 లక్ష ఇస్తామని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. పంచాయతీలకు సీఎం బిచ్చమేస్తున్నారా? ఒక్కో పంచాయతీకి సగటున రూ.కోటి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. కేంద్రం నుండి రూ.3 వేల 5 కోట్లు పంచాయతీలకు రాబోతున్నాయనీ, ముఖ్యమంత్రే ఈ విషయాన్ని ఒప్పుకున్నారన్నారు. మళ్లీ కేంద్రం ఏమిచ్చిందని ఎదురుదాడి చేయడం సిగ్గు చేటు అని అన్నారు. తెలంగాణ ప్రజ పన్ను కట్టే ఆదాయంతో 6 గ్యారంటీలను ఎందుకు అమ చేయడం లేదు అని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా నిరాశ, నిస్పృహల్లో ఉన్నారనీ, వారంతా తిరగబడే రోజు వచ్చాయన్నారు. అంతర్గత సమావేశా నిర్వహిస్తూ ప్రభుత్వంపై అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. కేబినెట్ లో ఇద్దరు, ముగ్గురు మంత్రు చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని వేల కోట్ల అక్రమా సంపాదిస్తున్నారు. ఇదే విషయంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే చర్చించుకుంటున్నారన్నారు. ఇంటెలిజెన్స్ ద్వారా మంత్రుల అక్రమాలపై రిపోర్టు తెప్పించుకుంటున్నాం అని అన్నారు. మంత్రుల భాగోతమంతా త్వరలోనే బయటపెడతాం అని స్పష్టం చేశారు. టైం చూసి కాంగ్రెస్ కరప్షన్, అక్రమాలపై బీజేపీ పోరాటం చేయబోతోందని, గతంలో కేసీఆర్ ప్రభుత్వ అక్రమాలపైనా నివేదిక తెప్పించుకుని పంపినా చర్యల్లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల స్కాం జరిగితే 9 వేల కోట్ల అక్రమాలపైనే విచారణకు పరిమితం ఎందుకు చేశారు? ఎవరిని కాపాడేందుకు రూ.లక్ష కోట్ల అక్రమాలపై విచారణ జరపడం లేదు? తాను కాంగ్రెస్ లోనే ఉన్నానని దానం నాగేందర్ చెప్పినా స్పీకర్ ఎందుకు స్పందించడం లేదు? సుమోటోగా తీసుకుని దానంపై ఎందుకు చర్య తీసుకోవడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసు టీవీ సీరియల్ ను తలపిస్తోందన్నారు. ప్రభాకర్ రావు ఎంతో మంది జీవితాలను నాశనం చేశారు, ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్ కుటుంబాని ప్రమేయం ఉందన్నారు. నక్సలైట్ల జాబితాలో మా పేర్లు చేర్చిన మూర్ఖుడు కేసీఆర్ అని విమర్శించారు. 6 వేల మందికిపైగా ఫోన్లను ట్యాప్ చేసిన చరిత్ర కేసీఆర్ ది అని అన్నారు. మేం అధికారంలోకి వస్తే ఫోన్ ట్యాపింగ్ బాధ్యులపై కచ్చితంగా చర్య తీసుకుంటాం ఆయన స్పష్టం చేశారు.

## బాబోయ్ చలి..

● తెలుగు రాష్ట్రాల్లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

● రెండు వారాలుగా పంజా విసురుతోన్న చలి



హైదరాబాద్: అమ్మో చలి.. స్వెట్టర్లు ఆగడం లేదు. బ్లాంకెట్లు, దుప్పట్లు కప్పుకున్నా.. వణుకు తగ్గట్లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కే పడిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు. రెండు వారాలుగా తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. తీవ్రమైన చలితో పాటు విపరీతంగా కురుస్తోన్న మంచు.. వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఉదయం 8 కాదు కదా.. 10 గంటలైనా బయటకు రాలేని పరిస్థితి. డిసెంబర్ మొదటి నుంచీ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. మున్ముందు టెంపరేచర్స్ అత్యంత కనిష్టానికి పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వచ్చే 4 రోజులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని, జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ

**విశ్లేషణ వాతావరణ హెచ్చరికలు :**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా తూర్పు ఈశాన్య దిశ నుండి వీస్తున్నవి.. దీని ప్రభావంతో ఈరోజు, రేపు మరియు ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుండి 4సి తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల 3 రోజుల వరకు వాతావరణ విశ్లేషణ:**

అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ? యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్:–** గురువారం, శుక్రవారం, శనివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది.

**రాయలసీమ:–** గురువారం, శుక్రవారం, శనివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది.

**గమనిక :–** రాగల 2 రోజుల్లో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానం, రాయలసీమ లో కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి లేదా రెండు చోట్ల సాధారణము కంటే 2-4 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువగా నమోదయ్యే అవకాశముంది. ఆ తర్వాత పెద్దగా మార్పు ఉండదు.

# పట్నంలో చదువుకుని గ్రామాల్లో వైద్యసేవలు

● ఆదర్శంగా నిలుస్తున్న దంతవైద్య విద్యార్థుల సంఘం ● పల్లెదంత సేవ పేరుతో గ్రామీణ ప్రజలు, విద్యార్థులకు ఉచిత దంతవైద్యం ● దంత సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సంఘ సభ్యులు ● వేల మంది నిరుపేదలకు ఉచిత సేవలు

హైదరాబాద్ : దంత వైద్యుడు(డెంటిస్ట్) కావాలంటే మొదట 'బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్'(బీడీఎస్) చదవాలి. చదివింది ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలంటే దంత సమస్యలున్న పేషెంట్లకు చికిత్స చేయాలి. అయితే ఆ విద్యార్థులు మాత్రం మరో అడుగు ముందుకేశారు. 'పల్లె దంత సేవ' పేరుతో గ్రామీణ ప్రజలకు, ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఉచితంగా దంత వైద్యాన్ని అందిస్తూ, దంతరక్షణపై వారిలో అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు 'తెలంగాణ దంత వైద్య విద్యార్థుల సంఘం(టీడీఎస్ఏ)లో ఉన్న యువ దంతవైద్యులు. తద్వారా ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అసలు వారికి ఈ ఆలోచన ఎలా వచ్చింది? ఇప్పటి వరకు ఎంతమందికి ఉచిత సేవలందించారు? మున్ముందు ఏం చెయబోతున్నారు అనే వివరాలు తెలుసుకుందాం. రాష్ట్రంలో ఒక ప్రభుత్వ, 13 ప్రైవేటు డెంటల్ మెడికల్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో వేలాది మంది విద్యార్థులు బీడీఎస్(బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్), ఎండీఎస్(మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జన్) చదువుతున్నారు. వీరందరినీ ఒక తాటిపైకి తీసుకురావడం కోసం రెండేళ్ల క్రితం నిజామాబాద్లోని తిరుమల కాలేజీలో బీడీఎస్ చదివే బాలుసాని మణిదీప్ తన స్నేహితులైన అంజనాశ్రీ, సువర్ణ, వంశీకృష్ణ, విష్ణువర్ధన్రెడ్డి, శ్రీజ హన్సికలతో కలిసి టీడీఎస్ఏ(తెలంగాణ వైద్య విద్యార్థుల సంఘం) ఏర్పాటుచేశారు. పల్లె దంత సేవ ఆలోచన వచ్చిందిలా : గ్రామీణ ప్రజలకు దంత ఆరోగ్యంపై అంతగా అవగాహన ఉండటం లేదని, నోటి శుభ్రతపై నిర్లక్ష్యం వహించడం కారణంగా ఓరల్ క్యాన్సర్ల లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయని టీజీఎస్ఏ గ్రూపు సభ్యులు గ్రహించారు. ఆ విధంగా పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్లో 'పల్లె దంత సేవ' మొదటి శిబిరాన్ని ప్రారంభించారు. స్థానిక పాఠశాలలో దంతవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి దంత సంరక్షణపై అవగాహన కల్పించడమే కాక ఊళ్లో పంటి సమస్యలు ఉన్నవారికి ఉచిత చికిత్సను అందించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించడంతో ఈ సంఘంలో సభ్యత్వం తీసుకునే విద్యార్థుల సంఖ్య వందల నుంచి వేలల్లోకి చేరింది. ఇప్పుడు 4,600 మంది టీజీఎస్ఏలో సభ్యులయ్యారు!

ఉచిత సేవ వేలాది గ్రామాలకు చేరాలనే సంకల్పంతో : వీరి కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను రూపొందించారు. ఇప్పటికి పదివేల మందికిపైగా పల్లె ప్రజలకు ఉచితంగా దంతవైద్య చికిత్సలు అందించారు. ఏవైనా పెద్ద సమస్యలు ఉంటే స్థానిక డెంటల్ క్లినిక్లతో మాట్లాడి బాధితులను అక్కడికి పంపిస్తున్నారు. టీజీఎస్ఏ సభ్యులు ఇటీవల పలు ప్రభుత్వ పాఠశాలల్లో దంత సంరక్షణపై అవగాహన కల్పిస్తున్న క్రమంలో అనేక మంది ప్రభుత్వ బడి పిల్లలు అసలు తాము టూత్ బ్రష్ వాడమని చెప్పడంతో విద్యార్థుల కోసం మరో వినూత్న కార్యక్రమానికి



శ్రీకారం చుట్టారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా టూత్ బ్రష్, పేస్టును అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలా ఇప్పటికే వేల సంఖ్యలో చిన్నారులకు అందజేశారు. తమ ఉచిత సేవ వేలాది గ్రామాలకు చేరాలనే సంకల్పంతో ఈ మధ్యే ఓ వాట్సాప్ ఛానెల్ క్రియేట్ చేశారు. ఎవరైనా దంత సమస్యలతో బాధపడుతూ తమ సమస్యను అందులో పోస్ట్ చేస్తే వెంటనే దానికి వైద్యులు పరిష్కారం చెబుతున్నారు. చికిత్స అవసరమైనట్లయితే బాధితులకు దగ్గర్లోని డెంటల్ కళాశాలకు పిలిపించి తగిన చికిత్స అందిస్తున్నారు. ఎంతో మంది నిరక్షరాస్యులు, పేదలకు దంతవైద్యంపై అవగాహన కల్పిస్తూ ఉచిత సేవలను అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల అంతంత మాత్రంగానే వైద్య సేవలు ఉంటాయి. అలాంటి చోట్ల వీరి సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. నిస్వార్థంగా చేస్తున్న వీరి కృషిని అందరం అభినందించిద్దాం.

## మాజీ ప్రధాని అటల్జీ ఆదర్శప్రాయుడు

● కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి

● అటల్ అటల్ చింతనాంజలి చిత్ర ప్రదర్శన

● ప్రారంభించిన బీజేపీ రాష్ట అధ్యక్షు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ వాజ్ పాయ్ ఆదర్శ నాయకుడని కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి అన్నారు. గురువారం అటల్ స్మృతి వర్ష్ సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన నిఅటల్ చింతనాంజలి చిత్ర ప్రదర్శను ను విక్షించారు. ఈ చిత్ర ప్రదర్శనను బిజెపి రాష్ట్ర అధ్యక్షు ఎన్ రామచందర్ రావు ప్రారంభించారు. ఈ చిత్ర ప్రదర్శనలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్?పేయి జీ జీవితం, దూరదృష్టి గల నాయకత్వం, దేశానికి అందించిన అమూల్య సేవ ఎంతో అద్భుతంగా ఆవిష్కృతమయ్యాయి. ఆయన ఆలోచన, ఆదర్శా తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకు చంద్రశేఖర్ జీ, గౌతమ్ రావు, వెముల అశోక్, బంగారు శృతి తదితరు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనే వార్తకు.

# ఇటార్సీ - విజయవాడ ఫ్రైట్ కారిడార్ - వయా తెలంగాణ!

● తెలంగాణ మార్గంలో ఫ్రైట్ కారిడార్ ● ఇటార్సీ-విజయవాడ మార్గంపై రైల్వే బోర్డుకు డీపీఆర్ ● సరకు రవాణాలో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య కీలకం కానున్న లింక్



హైదరాబాద్ : దేశంలో సరకు రవాణా ప్రాజెక్టులో ముఖ్యమైందిగా భావిస్తున్న ఇటార్సీ-విజయవాడ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (నార్త్-సౌత్ డీఎఫ్సీ) ప్రాజెక్టు కీలక దశకు చేరుకుంది. దాదాపు 922 కి.మీ. పొడవుతో తెలంగాణ మీదుగా ఈ కారిడార్ను ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (డీఎఫ్సీసీఐఎల్) సమర్పించింది. ప్రస్తుతం ఈ డీపీఆర్ బోర్డు పరిశీలనలోనే ఉంది. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్లో ఈ ప్రాజెక్టుపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పట్టాలెక్కితే తెలంగాణకు ఎంతో ఉపయోగం చేకూరనుంది. తగ్గనున్న రవాణా ఖర్చులు : మధ్యప్రదేశ్లోని ఇటార్సీ నుంచి తెలంగాణ మీదుగా ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ వరకు ఈ ప్రత్యేక సరకు రవాణా కారిడార్ను డీఎఫ్సీసీఐఎల్ ప్రతిపాదించింది. ఈ మార్గం కార్యరూపం దాలిస్తే సరకు రవాణాలో ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల్ని అనుసంధానించే కీలక లింక్ కానుంది. ప్రస్తుతం ఉన్న ట్రాక్లో అటు ప్రయాణికుల రైళ్లు, ఇటు గూడ్సు రైళ్లు ప్రయాణాలు చేస్తున్నారు. దీంతో అదనపు రైళ్లను ప్రవేశపెట్టడానికి, వేగంగా నడపడానికి సాంకేతిక పరమైన సమస్యలు ఎన్నో వస్తున్నాయి. దీంతో కొత్త ప్రాజెక్టుతో గూడ్సు రైళ్లకు ప్రత్యేక ట్రాక్ వేయనున్నారు. ప్రయాణ సమయంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రయాణికుల రైళ్ల వేగం సైతం పెరిగేందుకు ఆస్కారం ఉంది.

**ఈ ప్రాజెక్టులో కీలకం కానున్న తెలంగాణ :** తెలంగాణ మీదుగానే ఇటార్సీ-విజయవాడ రైల్వే కారిడార్ వెళుతుండటంతో సరకు రవాణాలో రాష్ట్రం ఎంతో కీలకంగా మారనుంది. పారిశ్రామిక క్లస్టర్లు, గిడ్డంగులకు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ హబ్ల అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేసే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుతో రహదారులపై భారీ ట్రక్కుల ఒత్తిడి తగ్గనుంది. రైల్వే ఆధారిత గ్రీన్ లాజిస్టిక్స్కు మార్గం సుగమం అవుతుంది.

ఇటార్సీ-విజయవాడ రైలు మార్గం కాగజ్నగర్, మంచిర్యాల, రామగుండం, కాజీపేట, ఖమ్మం మీదుగా వెళ్లనుంది. రాష్ట్రంలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్కు సంబంధించిన ఎలైన్మెంట్ వివరాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. సరకు రవాణా మార్గం కావడంతో పారిశ్రామిక ప్రాంతాలకు సమీపం నుంచే ఉండే అవకాశం మెండుగా ఉంది.

**డిజిటల్ ట్రాఫిక్ మే నేజ్మెంట్ సిస్టమ్ :** ప్రత్యేక కారిడార్ను భారీ మొత్తంలో సరకుల్ని రవాణా చేసేందుకు వీలుగా ఎక్కువ వ్యాగన్లతో కూడిన గూడ్సు రైళ్లను తట్టుకునేలా ట్రాక్లు, విద్యుత్ సామర్థ్యం, ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. రైళ్ల కదలికలను రియల్ టైమ్లో పర్యవేక్షించే డిజిటల్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు రైల్వే బోర్డు ఆమోదం లభించిన తర్వాత కేంద్ర క్యాబినెట్ అనుమతి లభించాల్సి ఉంది. ఆ తర్వాత బడ్జెట్లో నిధుల కేటాయింపు, భూసేకరణ, పర్యావరణ అనుమతుల వంటి ప్రక్రియలు ఉండనున్నాయి.

**ఖరగ్పుర్-విజయవాడ కారిడార్ :** ఇప్పటికే ప్రకటించిన ఖరగ్పుర్-విజయవాడ ఈస్ట్కోస్ట్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ను నిడుబ్రోలు వరకు పొడిగిస్తూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. విజయవాడ నుంచి నిడుబ్రోలు స్టేషన్ మధ్య దూరం దాదాపు 63 కి.మీ. కాగా, ఈ కారిడార్ మొత్తం పొడవు 1,149 కి.మీ.గా ఉండబోతోంది.

**తెలంగాణలో డ్రైపోర్టు :** తెలంగాణలో తీర ప్రాంతం లేకపోవడంతో హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది. ఈ ప్రతిపాదిత డ్రైపోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్లోని మచిలీపట్నం పోర్టును రైలు మార్గం ద్వారా కనెక్టివిటీ చేయాలనేదే ప్రణాళిక. ఇది కార్యరూపం దాల్చితే మాత్రం తెలంగాణ నుంచి విదేశాలకు సముద్రమార్గంలో జరిగే ఎగుమతులు, దిగుమతులు రవాణా మరింత సులభతరం కానున్నాయి.

# బూతులకు పేటెంట్ కేసీఆరే

**దయ్యాలు వేదాలు వల్లించినట్లు హరీష్ తీరు.. : ఎంపీ చామల ఫైర్**

హైదరాబాద్ : మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హరీష్ రావు మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. నీతులు ఎదుటి వారికి చెప్పడం కాదు, ముందు మీ మామ కేసీఆర్ తిట్ల పురాణం, బూతులు ఒకసారి గుర్తు చేసుకోవాలని హరీష్ రావుకు చురకలు అంటించారు. రాజకీయాల్లో అసలు సిసలైన తిట్ల పురాణాన్ని మొదలుపెట్టిందే కేసీఆర్ అని చామల విమర్శించారు. ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడారని, బూతులు మాట్లాడే పేటెంట్ హక్కులు ఆయనకే దక్కుతాయని ఎద్దేవా చేశారు. కేసీఆర్ రాజకీయంగా మాట్లాడితే సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగానే సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఓడిపోయి ఫామ్ హౌస్ లో ఉండి, రెండేళ్ల తర్వాత బయటకు వచ్చిన కేసీఆర్.. ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని పట్టుకుని "తోలు తీస్తాం" అంటే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. "మమ్మల్ని చెట్టుకు కట్టేయాలి.. లాగులో తొండలు వదలాలి" అని హరీష్ రావు మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. హరీష్ రావు ఇప్పుడు వేదాంతాలు, పాండిత్యం వల్లిస్తున్నారని, కేటీఆర్ కు ఐటీ, ఇరిగేషన్ తనకే తెలుసు అన్న అహంకారం ఉందని విమర్శించారు.

దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, నీళ్లు-నిజాలపై, గత పదేళ్లలో జరిగిన అవినీతి, అవకతవకలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేసి మరీ 2023లో మిమ్మల్ని ఓడించారని, 2029 ఎన్నికల్లో మిమ్మల్ని శాశ్వతంగా ఇంటికి పంపించడం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక సీఎం, మాజీ



సీఎం పరస్పరం గౌరవించుకోవాలని బండి సంజయ్ ఇచ్చిన సలహాను ప్రస్తావిస్తూ.. "మేము చెప్పే అంశాలను ఆ దద్దమ్మలకు చెప్పాలని బండి సంజయ్ కు విజ్ఞప్తి చేస్తున్నా" అని ఘాటుగా స్పందించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులుగా హుందాగా వ్యవహరిస్తూ సలహాలు, సూచనలు ఇవ్వాలని హితవు పలికారు.

## అయిదు తరాల అపురూప సమ్మేళనం..

**ఒకే వేదికపై 200 మంది**

హైదరాబాద్: ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయి విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుత తరుణంలో ఇదొక అపురూప సన్నివేశం. ఒకే కుటుంబానికి చెందిన దాదాపు 200 మంది ఒక వేదికపై కలుసుకొని ఆనందానుభూతి పొందిన సందర్భమిది. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన కొంతం కిష్టయ్య, అమ్మాయి దంపతుల వారసులు గురువారం హైదరాబాద్ కొండాపూర్లోని అపర్ణా సెరేన్ కమ్యూనిటీలో కలుసుకున్నారు. 80 ఏళ్ల వృద్ధులు మొదలుకొని ఆరు నెలల శిశువుల వరకు అయిదు తరాల వారు ఇందులో పాలు పంచుకున్నారు. సామాన్య నేపథ్యం నుంచి మొదలైన ఓ కుటుంబం, అయిదు తరాల సంబరాన్ని జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ అపురూప కలయికలో నాటి కష్టాలను తలచుకొని.. నేటి విజయాలను చూసి ఆ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. ఉంటున్న కుటుంబ సభ్యులు ఆన్లైన్లో పాల్గొన్నారు. ప్రస్తుత తరుణంలో ఇలాంటి వేడుకలు అత్యంత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.




# భారతీయ మజ్దూర్ సంఘ్ కార్యాలయం

● ప్రారంభించిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

● పాల్గొన్న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కార్మికులకు తగిన న్యాయం జరిగినప్పుడే కార్మికుల హక్కుల కోసం సరైన పోరాటం జరుగుతుందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం గాంధీనగర్లో నూతనంగా నిర్మితమైన భారతీయ మజ్దూర్ సంఘ్ కార్యాలయం దత్తోపంత్ ఠేంగడి భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ మాననీయ సహకార్యవాహ్ దత్తాత్రేయ హోసబలే జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ మజ్దూర్ సంఘ్కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దత్తోపంత్ ఠేంగడి భవన్ కార్మికుల సంక్షేమం, సామాజిక సమరసత, శ్రమ గౌరవాన్ని ప్రతిబింబించే జాతీయ భావజాలాన్ని మరింత బలోపేతం చేసే కేంద్రముగా నిలవాలని ఆకాంక్షించారు.

# బీసీ ఉద్యమంలో పద్మశాలీలు ముందు ఉన్నారు

● పద్మశాలీల అభివృద్ధి కోసం కృషి చేస్తా ● బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చాగండ్ల నరేంద్రనాథ్ ● రాజ్యాధికారం దిశగా పద్మశాలీలను దేశవ్యాప్తంగా మమేకం చేస్తున్నాం ● అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల బిక్షపతి ● చైతన్యానికి ప్రతీక పద్మశాలీలు రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటం చేస్తాం ● పద్మశాలీల రాజ్యాధికార వాటా సాధిస్తాం ● బీఆర్ఎస్ నాయకులు పి. రఘునందన్ నేత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ ఉద్యమంలో పద్మశాలీలు కీలకం వ్యవహరిస్తున్నారని పద్మశాలి మేళా కమిటీ చైర్మన్ చాగండ్ల నరేంద్రనాథ్ అన్నారు. సరేన్ గార్డెన్స్ లో బుధవారం నిర్వహించిన 26వ పద్మశాలి మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత ఎన్నో ఉద్యమాలు వచ్చాయని అందులో తెలంగాణ ఉద్యమం కీలకమైతే అందులో కీలక పాత్ర పోషించింది ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నుండి సిరివురం యాదన్న వరకు ఎన్నో త్యాగాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఏ ఉద్యమాలైనా ప్రజల కోసం ప్రగతి కోసం ప్రజల నుండి వస్తాయని, తాను రాజకీయాల కతీతంగా ఎన్నో ప్రజా యోజిత కార్యక్రమాలు చేశానని తెలిపారు. కుల, మతాలకు ప్రాంతాలకు అతీతంగా నిస్వార్థంగా సమాజానికి సేవలు అందించానని గుర్తు చేశారు. తాను పద్మశాలి కులంలో పుట్టినప్పటికీ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. భవిష్యత్తులో పద్మశాలి తో పాటు ఎంతోమంది ఇతర కులాలకు సైతం సేవలందిస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి మాట్లాడుతూ దేశంలో పద్మశాలీల పాత్ర కీలకంగా ఉందని పద్మశాలిలను రాజకీయంగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పద్మశాలీలు రాజకీయంగా కీలక పాత్ర పోషించడానికి తాము కృషి చేస్తున్నమని తెలిపారు. పద్మశాలి సంఘం నాయకులు కందగట్ల బిక్షపతి మాట్లాడుతూ 26 ఏళ్లుగా నిర్వహిస్తున్న పద్మశాలి మేళాకు సహకరించిన పద్మశాలిలను అభినందించారు. కె.పి.హెచ్.బి. కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులు వైద్య రాజేశ్వరి నేత మాట్లాడుతూ 26 ఏళ్లుగా పద్మశాలి మేళా నిర్వహిస్తున్న తరుణంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భోజన వసతి ఏర్పాటు చేసిన నరేంద్రనాథ్ భగవంతునితో సమానమని ప్రశంసించారు. నిరంతరం పద్మశాలి జాతీయ కోసం కృాఎషి చేస్తున్న పద్మశాలీలను పద్మశాలి మేళాలో సన్మానాలు, సత్కారాలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి సీనియర్ నాయకులు కందగట్ల బిక్షపతి అధ్యక్షత వహించారు. బిఆర్ఎస్ నాయకులు పి రఘునందన్ నేత మాట్లాడుతూ ఏ ఉద్యమంలో నైనా పద్మశాలీల కీలకంగా ఉంటారని అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమవర్తపు మురళి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు, శ్రవణ్, పద్మశాలి ఇంటలెక్చువల్ విభాగం నాయకులు ఏలే వెంకట నారాయణ, పద్మశాలి సంఘం ప్రముఖులు జన్ను మన్యం, అమృతం ఉప్పలయ్య, గుర్రం యుగంధర్, విద్య అశోక్, నామాల శ్రీనివాస్, కంచె బిక్షపతి, చంద్రశేఖర్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు సీత వైద్యం కిషోర్, యువజన విభాగం నాయకులు జన్ను సాయి మన్యం, కందగట్ల రాజు, విద్య అశోక్, పంచాక్షరి, మధునాల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పిల్లలకు క్రీడ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివాహ పరిచయ వేదికలో పలువురు యువతీ, యువకులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు.

# మాజీ ప్రధాని వాజ్పేయికి గవర్నర్ నివాళి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సికింద్రాబాద్లోని వాజ్పేయి పార్క్లో భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి చిత్రపటానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం నాడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన మాజీ ప్రధాని జయంతి సందర్భంగా లోక్ భవన్లో పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. దీనిని సుపరిపాలన దినోత్సవంగా పాటించారు. వాజ్పేయి దేశానికి చేసిన అమూల్యమైన కృషిని గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఆయనను దార్శనిక రాజనీతిజ్ఞుడు, వాగ్ధాటిగల పార్లమెంటేరియన్ మరియు భారతదేశ ప్రజాస్వామ్య పునాదులను జాతీయ ఐక్యతను బలోపేతం చేసిన నాయకుడు అని ఆయన అభివర్ణించారు.

# ఇక ఎస్ఎల్బీసీలో సొరంగం తవ్వకాలు

● నల్లమల భూమి పొరలను నిశితంగా పరిశీలిస్తున్న ఇరిగేషన్ శాఖ ● ఏటవాలుగా గ్రానైట్ పలకలు

● ఉపరితలంపై నీటి ప్రవాహాలు ● ఈ ప్రాంతం గుండానే నాడు సొరంగంలోకి జారిన మట్టి, రాళ్లు

● 13.95 కిలోమీటరు వద్ద గుర్తించిన నిపుణులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్సెల్బీసీ) సొరంగం తవ్వకాలకు నీటిపారుదల శాఖ తిరిగి సమాయత్తమవుతోంది. దీని కోసం నల్లమల భూమి పొరలను నిశితంగా పరిశీలిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీశైలం జలాశయం నుంచి నీళ్లు ప్రవేశించే మార్గంలో (ఇన్లెట్) 13.95 కిలో మీటరు వద్ద సొరంగం పైకప్పు కూలిన సంగతి తెలిసిందే. సొరంగం ఉపరితలంలోని భూ పొరల స్ట్రాటాపై ఇప్పటికే జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ(ఎన్జీఆర్ఐ) హెలీ బోర్న్ టెక్నాలజీ ఆధారంగా ఎలక్ట్రోమ్యాగ్నటిక్ సర్వే చేసింది. ఈ సమాచారాన్ని నిపుణులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.అందిన సమాచారం మేరకు పైకప్పు కూలిన ప్రాంతంలో భూ ఉపరితలంలో భూమి పలకలు చాలా సంక్లిష్టంగా ఉన్నాయని గుర్తించారు. క్వార్ట్జ్, గ్రానైట్ రకాలకు చెందిన రెండు పలకలు భూమి ఉపరితలం నుంచి భూగర్భంలోకి ఏటవాలుగా ఉన్నట్లు తెలుసుకున్నారు. దీనికితోడు ఉపరితలంపై వాగులు, నీటి ప్రవాహాలు ఉండటంలో అక్కడి నుంచి ఊట నీరు ఈ పలకల గుండా భూమిలోపలి వరకు దిగుతున్నట్లు ఓ అంచనాకు వచ్చారు. ఈ పలకలు ఉన్న ప్రాంతాల్లో తవ్వకాలు వాస్తవానికి ఒక పరీక్ష లాంటివేనని నిపుణులు భావిస్తున్నట్లు సమాచారం.200 మీటర్లకు ఒకసారి పరిశీలన : సొరంగంలో ఇంకా తొమ్మిదిన్నర కిలోమీటర్లు తవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు ప్రవేశం, వెలుపలకి వెళ్లే మార్గాల్లో టన్నెల్ బోర్ యంత్రం (టీబీఎం) ద్వారానే తవ్వకాల పనులు చేశారు. పైకప్పు కూలిన ఘటనలో శ్రీశైలం జలాశయం నుంచి తవ్వే మార్గంలో టీబీఎం(యంత్రం) ధ్వంసం అయింది. దీన్ని ముక్కలు ముక్కలుగా కోసి వెలుపలకు తరలించారు. కృష్ణా జలాలు వెలుపలకు వచ్చే మార్గంలో దేవరకొండ వైపు కూడా టీబీఎంను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.టీబీఎం తవ్వకాల స్థానంలో అడ్వాన్స్ టెక్నాలజీ విధానం (ఏటీఎం) అనుసరించి తవ్వకాలు చేపట్టాలని తాజాగా నిర్ణయించారు. ఈ పద్ధతిలోనూ పరిమిత డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ను అనుసరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం సొరంగంలోపల రోజుకు మూడు నుంచి నాలుగు వేల క్యూసెక్కుల నీటి ఊట వస్తోంది. దీన్ని తొలగిస్తూ తవ్వకాలు చేపట్టాల్సి ఉంది. అయితే, భూమి పొరలు అంత భద్రంగా లేని (షీర్ జోన్) ప్రాంతాల్లో ఉన్నట్లు ఎలక్ట్రోమ్యాగ్నటిక్ సర్వేలో గుర్తించిన సమాచారాన్ని భౌతికంగా పోల్చుకుంటూ తవ్వకాలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.ఎన్జీఆర్ఐ రూపొందించిన సర్వే డేటాను ప్రభుత్వ సలహాదారు, సొరంగాల నిపుణుడు బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్కు చెందిన కర్నల్ పరీక్షిత్ మెహ్రా నేతృత్వంలో నిపుణులు నిశితంగా అధ్యయనం చేస్తున్నారు. వారం రోజుల్లో తవ్వకాలు ప్రారంభించేందుకు రోడ్ మ్యాప్ను సైతం సిద్ధం చేసుకుని ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహించేందుకు నీటిపారుదల శాఖ ఇప్పటికే సిద్ధమవుతోంది.నాడు షీర్జోన్లోనే కూలిన పైకప్పు : సొరంగం పైకప్పు కూలిన ప్రాంతంలో రెండు రాతి పలకలు, బలహీనమైన మట్టి ఉన్నట్లు ఇటీవలి సర్వేలో నిపుణులు గుర్తించినట్లు తెలిసింది. దీంతోనే ఉపరితలం నుంచి సొరంగంలోకి నీటి ఊట పెద్దఎత్తున వచ్చిందని భావిస్తున్నారు. అప్పట్లో ఊటను నియంత్రించేందుకు పీయూ కాంక్రీట్ మిక్చర్తో పంపింగ్ చేస్తూ, ఎక్కడికక్కడ నియంత్రిస్తూ సొరంగం తవ్వకాన్ని నెమ్మదిగా పూర్తి చేస్తూ ముందుకు వెళ్లారు. ఈ క్రమంలో భూమి పొరల్లో నీటి ఊట, లూజ్ మట్టి పేరుకుపోయాయి. ఈ ప్రాంతాన్ని షీర్జోన్గా గుర్తించి నెమ్మదిగా పనులు చేపట్టినా చివరికి ఫిబ్రవరిలో ఒక్కసారిగా పైకప్పు నుంచి పెద్ద ఎత్తున నీళ్లు, బురదతో పైకప్పు కూలి పనిచేస్తున్న కార్మికులపై పడింది. ప్రస్తుతం ఇక్కడ పనులు చేపట్టడం ఒక సవాలేనని, అత్యాధునిక టెక్నాలజీ, నిశిత పరిశీలనతో పూర్తి చేయాల్సి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# మెట్రో రెండో దశకు మోక్షం ఎప్పుడో...?

● ఢిల్లీ మెట్రో ఐదో దశకు ఓకే చెప్పిన కేంద్రం ● హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు మాత్రం మొండి చేయి

● ప్రాజెక్టు అనుమతులకోసం రాష్ట్రం ఎదురుచూపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మొన్న బుధవారం కేంద్ర మంత్రిమండలి సమావేశం జరిగింది. అందులో తెలంగాణ మినహా ఇతర మెట్రో నగరాల నుంచి విస్తరణ ప్రాజెక్టు పనులకు అనుమతువెంటనే ఇచ్చేస్తోంది. కానీ హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ పనులకు అనుమతుఇవ్వాలని కోరినా మొండిచేయి చూపిస్తోంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ దిల్లీ మెట్రో ఐదో దశకు కేంద్రమంత్రిమండలి బుధవారం ఆమోదం తెలపడమే. ఇక్కడ మూడు కారిడార్లలో రూ.12,015 కోట్ల అంచనాలతో 16 కి.మీ. మేర విస్తరణ పనుచేపట్టనున్నారు.దిల్లీ, లఖ్నవూ, పుణె, బెంగళూరు, చెన్నై ఇలా అన్ని నగరాల్లో మెట్రో రైవిస్తరణ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి ఇస్తోంది. కానీ హైదరాబాద్ మెట్రోకు మాత్రం ఃమేరా నంబర్ కబ్ ఆయేగాః అన్నట్లుగా ఎదురు చూపులే మిగుతున్నాయి. కేంద్ర మంత్రివర్గం సమావేశం జరిగిన ప్రతిసారి హైదరాబాద్ మెట్రో రైరెండోదశకు అనుమతి వస్తుందేమో అని ఆశగా ఎదురుచూడటం, అనుమతి రాలేదని తెలిసి నిరాశ పడటం తెలంగాణకు పరిపాటిగా మారింది.23 నగరాల్లో 1,013 కి.మీ. మెట్రో మార్గం : దేశంలో 2014కు ముందు 5 నగరాల్లో 248 కి.మీ. మెట్రో రైమార్గం మాత్రమే ఉండేది. ఆ మార్గం కాస్త కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక 23 నగరాల్లో 1013 కి.మీ. పెరిగింది. ఈ 11 ఏళ్లలో 765 కి.మీ. నిర్మాణం జరిగింది. అప్పట్లో రోజువారీ సగటు మెట్రో ప్రయాణికుల సంఖ్య 28 లక్షఉండేది. ప్రస్తుతం అది కాస్త 1.12 కోట్లకు చేరింది. తదుపరి విస్తరణకు నగరాల వారీగా కేంద్రం ఆమోద ముద్ర వేస్తోంది. హైదరాబాద్కు సంబంధించిన అనుమతుల ప్రక్రియ మాత్రం ఆలస్యం అవుతూ వస్తోంది.

**8 కారిడార్లకు రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ :** రాష్ట్ర ప్రభుత్వం 14 నెలల క్రితం మెట్రో 2(ఏ) విస్తరణకు, ఆరు నెలల క్రితం మెట్రో 2(బి) విస్తరణకు కేంద్రాన్ని అనుమతుకోరింది.2(ఏ)లో 5 కారిడార్లు, రూ.76.4 కి.మీ., రూ.24,269 కోట్ల అంచనాలతో దీన్ని ప్రతిపాదించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.4,230 కోట్లుగా ఉంది.2(బి)లో మూడు కారిడార్లు, 86.1 కి.మీ., రూ.19,579 కోట్ల అంచనాలతో రూపొందించారు. దీనిలో కేంద్రం వాటా రూ.3,524 కోట్లుగా ఉంది.సానుకూలం అంటూనే సాగదీత చేస్తున్న కేంద్రం : మెట్రో రైరెండో దశకు అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీతో ప్రభుత్వం ఒక అవగాహనకు రావాలని కేంద్రం సూచించింది. ఇందులో భాగస్వామ్యానికి ఎల్ అండ్ టీ సుముఖంగా లేకపోవడంతో తొలిదశలోని తమ వాటాను ప్రభుత్వానికి విక్రయిస్తామని చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టును స్వాధీనం చేసుకునేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎల్ అండ్ టీ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒక ఒప్పందం జరిగింది. మార్చి నెలాఖరు నాటికి మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వమే టేకోవర్ చేసుకుంటుందని, అందుకు సంబంధించిన అనుమతుఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసింది.హైదరాబాద్ వచ్చిన సందర్భంలో కూడా కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని సీఎం స్వయంగా కలిసి అనుమతుత్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అందుకు కేంద్రమంత్రి కూడా సానుకూలంగా స్పందించారు. అయినప్పటికీ ఇప్పుడు కేంద్రమంత్రి మండలి సమావేశంలో హైదరాబాద్ మెట్రో విస్తరణకు అనుమతురాలేదు. అందుకే అనుమతుల కోసం ఎదురు చూపుతప్పడం లేదు. మూడు మార్గాల్లో రూ.19 వేల కోట్ల వ్యయంతో మెట్రో రైరెండో దశ పనులను చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కూడా తెలిపి, కేంద్రానికి అనుమతుల కోసం పంపింది. ఇప్పుడు ఆ అనుమతుఇవ్వడంలో కేంద్రం జాప్యం చేస్తోంది.


**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)

[illegible]: 19-ఎ, [illegible], [illegible] రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV (నియమం 8(1)) [illegible]

[illegible] 01. 2024 [illegible]

| [illegible] | 13(2) నోటీసు [illegible] | [illegible] |
|---|---|---|
| (Loan A/C No.) 23660000674010, [illegible] | 28-Nov-24 Rs. 20,64,508/- [illegible] | 22-Dec-25 |
| (Loan A/C No.) 23630000063350, [illegible] | 11-Jun-25 Rs. 10,48,868/- 04-జూన్-25 [illegible] | 23-Dec-25 |
| (Loan A/C No.) 23630000081275, [illegible] | 07-Mar-25 Rs. 7,70,818/- 24-02-2025 [illegible] | 23-Dec-25 |
| (Loan A/C No.) 23690001164483, [illegible] | 21-Aug-24 Rs. 10,90,150/- [illegible] | 23-Dec-25 |
| (Loan A/C No.) 22630000003646, [illegible] | 21-Jun-25 Rs. 7,66,569/- [illegible] | 23-Dec-25 |
| (Loan A/C No.) 21660000511431, [illegible] | 11-Jun-25 Rs. 12,50,555/- 05-జూన్-25 [illegible] | 23-Dec-25 |
| (Loan A/C No.) 22680000685394, [illegible] | 08-May-25 Rs. 8,64,781/- [illegible] | 23-Dec-25 |
| (Loan A/C No.) 23660002291105, [illegible] | 11-Jun-25 Rs. 6,98,962/- 04-జూన్-25 [illegible] | 22-Dec-25 |

తేదీ : 24/12/2025 స్థలం : [illegible] అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతి

● రూ.కోటి రివార్డు ఉన్న టాప్ లీడర్ గణేశ్ హతం ● ఆయుధాలను స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు

● ఒడిశా, ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం బలగాల గాలింపు



న్యూ ఢిల్లీ : ఒడిశాలోని కందమాల్ జిల్లాలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే హతమయ్యాడు. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో అతడితోపాటు మరో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అందులో మహిళలు కూడా ఉన్నారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పోస్ట్ చేశారు.ఒడిశా ఎన్కౌంటర్ను నక్సల్ రహిత భారతదేశం దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా వర్ణించారు. ఒడిశాలోని కంధమాల్లో జరిగిన ఒక భారీ ఆపరేషన్లో, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికేతో సహా 6 మంది నక్సలైట్లు ఇప్పటివరకు హతమయ్యారు. ఈ కీలక విజయంతో, ఒడిశా నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందడానికి అంచున నిలిచింది. 2026 మార్చి 31వ తేదీలోపు నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి మేం కట్టుబడి ఉన్నాం అని అమిత్ షా పోస్ట్ చేశారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఆ సమయంలో ఓ చోట మావోయిస్టులు ఎదురుపడగా పరస్పరం కాల్పులు చోటుచేసుకున్నాయి. అందులో పలువురు మావోలు హతమయ్యారు. మరణించిన వారిలో గణేశ్తోపాటు రాజేశ్ తివారీ, చమ్రు, రూప ఉన్నారు. గురువారం జరిగిన భారీ ఎన్కౌంటర్ తీవ్రవాదాన్ని అరికట్టడానికి, శాంతిని కొనసాగించడానికి నిరంతర ప్రయత్నాలను హైలైట్ చేస్తుందని ఒడిశా పోలీసులు తెలిపారు.

**గణేశ్ ఉయికేది తెలంగాణనే**

అయితే హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం అని అధికారులు తెలిపారు. అతడు కీలకమైన కేంద్ర కమిటీ సభ్యుడు అని, హనుమంతుపై రూ.1.10 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం రివార్డు ప్రకటించిందని వెల్లడించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నాయకులలో ఒకరైన హనుమంతు నేడు హతమయ్యాడని చెప్పారు.

అదే సమయంలో ఘటనాస్థలిలో ఒక రివాల్వర్, పాయింట్ 303 రైఫిల్, ఒక వాకీ-టాకీ సెట్, రెండు ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్స్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఒడిశా, ఛత్తీస్గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం బలగాల గాలింపు కొనసాగుతోంది. కంధమాల్, గంజాం జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో 20 స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్స్ (ఎస్ఓజీ) బృందాలు, రెండు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్) బృందాలు, ఒక బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్ఎఫ్) దళాలతో కూడిన 23 బృందాలు మోహరించాయి. అయితే ఇటీవల మల్కన్గిరిలో 22 మంది మావోయిస్టులు ఆయుధాలను విడిచిపెట్టి లొంగిపోయారు.

మరోవైపు, 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని, ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు.మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని, ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు.

బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు.

అయితే మార్చి 31, 2026 తర్వాత ఇటువంటి గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని, భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. దేశంలో నక్సలిజం సమస్య ఎందుకు తలెత్తిందని, వారికి సైద్ధాంతిక, ఆర్థిక, చట్టపరమైన మద్దతును ఎవరు అందిస్తున్నారని ప్రశ్నించారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## డ్రాగన్ విస్తరణవాదాన్ని భారత్ తిప్పి కొడుతుందా?

అమెరికా రక్షణ శాఖ కార్యాలయమైన పెంటగాన్ తాజాగా విడుదల చేసిన నివేదిక భారత సరిహద్దు భద్రత మరియు చైనా విస్తరణవాద ధోరణులపై అత్యంత కీలకమైన అంశాలను వెలుగులోకి తెచ్చింది. ముఖ్యంగా అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు వెంబడి చైనా చేపడుతున్న నిర్మాణ పనులు మరియు సైనిక మోహరింపు కేవలం ప్రాంతీయ వివాదం మాత్రమే కాదని, ఇది ఒక దీర్ఘకాలిక వ్యూహంలో భాగమని ఈ నివేదిక హెచ్చరిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ను తన సొంత భాగంగా చెప్పుకుంటూ అక్కడ గ్రామాలను నిర్మించడం, మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో వాస్తవాలను మార్చేందుకు చైనా ప్రయత్నిస్తోంది. ఈ పరిణామాలు భారత సార్వభౌమాధికారానికి సవాలు విసరడమే కాకుండా, హిమాలయ ప్రాంతంలో వ్యూహాత్మక సమతుల్యతను దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చైనా తన ప్రాదేశిక ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి అనుసరిస్తున్న సలామీ స్లైసింగ్ వ్యూహం గురించి కూడా పెంటగాన్ లోతుగా విశ్లేషించింది. అంటే ఏకకాలంలో పెద్ద ఎత్తున దాడి చేయకుండా, చిన్న చిన్న అడుగులు వేస్తూ నెమ్మదిగా అవతలి దేశం భూభాగాన్ని ఆక్రమించడం చైనా ప్రత్యేకత. అరుణాచల్ సరిహద్దుల్లో గల వాస్తవాధీన రేఖ వెంబడి చైనా నిర్మిస్తున్న రెండు ప్రయోజనాల గ్రామాలు ఈ వ్యూహంలో భాగమే. ఈ గ్రామాల్లో పౌరులను నివసింపజేయడం ద్వారా, ఆ భూభాగంపై తమకు చారిత్రక హక్కు ఉందని అంతర్జాతీయ సమాజాన్ని నమ్మించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం భూమిని ఆక్రమించడమే కాదు, భౌగోళిక వాస్తవాలను మార్చివేసి, భవిష్యత్తులో చర్చలు జరిగినప్పుడు భారత్ను బలహీనమైన స్థితిలో ఉంచే ఎత్తుగడ.

భారతదేశం ఇప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉంటూ తన వ్యూహాలను మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఈ నివేదిక పరోక్షంగా సూచిస్తోంది. కేవలం దౌత్యపరమైన చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా, సరిహద్దు ప్రాంతాల్లో రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం అనివార్యంగా మారింది. అరుణాచల్ ప్రదేశ్ లో పౌర మౌలిక సదుపాయాలను పెంచడం ద్వారా సరిహద్దు గ్రామాల్లో జనాభా వలసలను తగ్గించడం కూడా భారత్ ముందున్న ప్రధాన వ్యూహాల్లో ఒకటి. దీనిని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్ ద్వారా సరిహద్దు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ వలసలను నిరోధిస్తోంది. అదే సమయంలో సరిహద్దు రహదారులు, వంతెనలు మరియు సొరంగాలు నిర్మించడం ద్వారా సైన్యం వేగంగా కదలడానికి అవసరమైన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది. చైనా వైపు జరుగుతున్న కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టడానికి పర్వత ప్రాంతాలకు సరిపోయే తేలికపాటి ట్యాంకులు, లాంగ్ రేంజ్ ఆర్టిలరీ గన్లను సరిహద్దుల్లో మోహరించడం ప్రారంభించింది. కేవలం భూభాగం మీదనే కాకుండా, హిమాలయాల్లోని ఎత్తైన శిఖరాలపై పూర్తి స్థాయి పట్టు సాధించడానికి భారత సైన్యం ప్రత్యేక శిక్షణ పొందిన దళాలను నిరంతరం పహారా ఉంచుతోంది.

అంతర్జాతీయ వేదికలపై కూడా భారత్ తన గొంతును మరింత బలంగా వినిపించాల్సిన అవసరం ఉంది. పెంటగాన్ నివేదిక వంటి ఆధారాలను ప్రపంచ దేశాల ముందు ఉంచి, చైనా ఏకపక్షంగా సరిహద్దులను మార్చడానికి చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టాలి. క్వాడ్ వంటి కూటముల్లో కలిసి పనిచేస్తూ హిందూ మహాసముద్రంతో పాటు హిమాలయ సరిహద్దుల్లో కూడా చైనాను కట్టడి చేసేలా భాగస్వామ్య దేశాల మద్దతును కూడగట్టడం భారత్కు వ్యూహాత్మక ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. పెంటగాన్ నివేదికలో ప్రస్తావించిన మరో ముఖ్యమైన అంశం చైనా యొక్క హైబ్రిడ్ వార్ఫేర్. సైనిక మోహరింపుతో పాటు, అరుణాచల్ ప్రదేశ్లోని వివిధ ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టడం ద్వారా మానసిక యుద్ధానికి తెరలేపుతోంది. మ్యాపులను తారుమారు చేయడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం ద్వారా ఆ ప్రాంతంపై వివాదాన్ని సజీవంగా ఉంచాలని చూస్తోంది. భారత్ దీనికి ధీటుగా బదులిస్తూ, ఆ ప్రాంతంపై తన చారిత్రక మరియు సాంస్కృతిక సంబంధాలను ప్రపంచ దేశాలకు స్పష్టం చేస్తోంది. అమెరికా మరియు ఇతర పాశ్చాత్య దేశాలు అరుణాచల్ ప్రదేశ్ను భారత దేశంలో అంతర్భాగంగా గుర్తించడం చైనాకు పెద్ద దౌత్యపరమైన దెబ్బగా మారింది. చైనా యొక్క వ్యూహాత్మక విస్తరణలో భాగంగా సరిహద్దుల్లోని జలవనరుల మళ్లింపు మరియు డ్యామ్ల నిర్మాణం మరొక ప్రధాన ఆందోళనగా పరిణమించింది. బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న భారీ ఆనకట్టలు భారత్లోని ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక మరియు పర్యావరణ భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని పెంటగాన్ నివేదిక సూచిస్తోంది. యుద్ధ సమయంలో లేదా ఉద్రిక్త పరిస్థితుల్లో ఈ నీటిని నియంత్రించడం ద్వారా చైనా ఒక రకమైన జల యుద్ధానికి పాల్పడవచ్చని భారత్ భావిస్తోంది. దీనిని ఎదుర్కోవడానికి అరుణాచల్ ప్రదేశ్లో భారత ప్రభుత్వం కూడా భారీ జలవిద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది, తద్వారా దిగువన ఉన్న నీటిపై అంతర్జాతీయ చట్టాల ప్రకారం తన హక్కును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది.

**- ఐఐటీ పరిశోధకుల ఆవిష్కరణ ద-సైంటిస్టులా ప్రయోగాలు చేయగల 'ఐలా'**

**- అత్యంత క్లిష్టమైన ఏఎఫ్ఎం మైక్రోస్కోపునూ ఆపరేట్ చేయగలదు**

**- ఏఐ ఏజెంట్‌ను అభివృద్ధి చేసిన ఐఐటీ ఢిల్లీ పరిశోధకులు**

న్యూఢిల్లీ : కృత్రిమ మేధస్సు (ఏఐ)తో పనిచేసే సెర్చ్ ఇంజిన్ 'ఛాట్ జీపీటీ' గురించి మనకు తెలుసు. దాన్ని మనం ప్రశ్నలు అడుగుతుంటే సమాధానాలు ఇస్తుంటుంది. ఒకవేళ ఏదైనా భౌతికమైన పనిని చేయమని 'ఛాట్ జీపీటీ'కి చెబితే ఏమవుతుంది ? ఆ పనిని అది అస్సలు చేయలేదు. ఈ లోపాన్ని అధిగమించే దిశగా ప్రపంచంలోనే తొలిసారిగా ఐఐటీ దిల్లీకి చెందిన పరిశోధకులు ముందడుగు వేశారు. లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) అనే సాఫ్ట్‌వేర్‌తో ఏఐ సెర్చ్ ఇంజిన్లు పనిచేస్తుంటాయి. మన పరిశోధకులు దాదాపు ఏడాది పాటు శ్రమించి ప్రాంప్ట్ ఇవ్వగానే భౌతికమైన పనులనూ చేయగల లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌ను ఆవిష్కరించారు. దీనికి 'ఐలా' (ఏఐఎల్ఏ) అని పేరు పెట్టారు. ఇది ల్యాబ్‌లో అచ్చం ఒక సైంటిస్టులా పనిచేస్తూ, అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపులతో మెటీరియల్స్ సైన్స్ టెస్టులు, ప్రయోగాలను నిర్వహిస్తోంది. ఐలాను ఎలా అభివృద్ధి చేశారు ? ఇది ఏయే పనులు చేయగలదు ? ఎంత కచ్చితత్వంతో చేయగలదు ? చిన్నతరహా యూనివర్సిటీలు, ఆస్పత్రులు, ఎంఎస్ఎంఈలకు దీనివల్ల ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది ? ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఏఐ విప్లవానికి 'ఐలా'తో కొత్తబాట**

ఐఐటీ దిల్లీలోని యార్డీ స్కూల్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన పరిశోధకులు సత్తా చాటారు. ఏఐ విప్లవాన్ని కొత్త పుంతలు తొక్కించే సరికొత్త బాటను వారు కనుగొన్నారు. ఐఐటీ దిల్లీలోని స్కూల్ ఆఫ్ ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్‌లోని పీహెచ్‌డీ స్కాలర్ ఇంద్రజీత్ మండల్, యార్డీ ఏఐ స్కూల్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎన్.ఎం. అనూప్ కృష్ణన్, మెటీరియల్స్ సైన్స్ ప్రొఫెసర్ నిత్యానంద్ గోస్వామి, పరిశోధకులు జితేంద్ర సోని, జాకిలతో కూడిన టీమ్ 'ఐలా' (ఏఐఎల్ఏ) అనే ఏఐ ఏజెంట్‌ను అభివృద్ధి చేసింది. 'ఐలా' అంటే 'ఆర్టిఫీషియల్లీ ఇంటెలిజెంట్ ల్యాబ్ అసిస్టెంట్' అని అర్థం. దీన్ని తయారు చేసిన టీమ్‌లో డెన్మార్క్‌కు చెందిన ఆల్బోర్గ్ యూనివర్సిటీకి చెందిన మోర్టెన్ ఎం స్మెడ్‌స్కేర్, జర్మనీలోని లీబ్నిజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోటోనిక్ టెక్నాలజీకి చెందిన కాట్రిన్ వోండ్రాజెక్, జర్మనీలోని జెనా విశ్వవిద్యాలయానికి చెందిన లోథర్ వోండ్రాజెక్ కూడా ఉన్నారు.

**'ఐలా' ఏం చేస్తుంది ?**

మెటీరియల్ సైన్స్‌కు సంబంధించిన ల్యాబ్‌లో ప్రయోగాలు చేయడం అంటే ఆషామాషీ విషయం కాదు. ఇందుకోసం నిపుణులకు చాలా ఓపిక, ఏకాగ్రత, శ్రద్ధ అవసరం. మెటీరియల్ సైన్స్ ప్రయోగాలకు మూలస్తంభం అత్యాధునిక 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్' (ఏఎఫ్ఎం). దీని ద్వారా సిలికాన్, గ్లాస్, కాంక్రీట్, లోహాలు, ప్లాస్టిక్‌లు సహా వివిధ బయో మెటీరియల్స్‌ను విశ్లేషిస్తారు. వాటి స్థితిగతులు, లోతుపాతులు, లక్షణాలు, స్వరూప స్వభావాలను కచ్చితత్వంతో తెలుసుకుంటారు. ప్రస్తుతం మనదేశంలో ఈ మైక్రోస్కోపుతో టెస్టులు చేయగల నిపుణుల సంఖ్య తక్కువగా ఉంది. 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్'ను వినియోగించడంపై ఎవరికైనా పూర్తి అవగాహన రావాలంటే దాదాపు రెండేళ్ల టైం పడుతుంది.

ఇన్నేళ్లు శ్రమించి నిపుణుడిగా మారిన వ్యక్తి కూడా, ఈ మైక్రోస్కోప్‌ను టెస్టు/ప్రయోగం కోసం సిద్ధం చేసుకోవడానికి గంటల కొద్దీ టైం తీసుకుంటాడు. ఇకపై ఇంత టైం వేస్ట్ కాదు. 'ఐలా' ఏఐ ఏజెంట్‌ను 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్'తో లింక్ చేశాక, నిపుణుడు ఒక్క ప్రాంప్ట్‌ను ఇస్తే చాలు. ఆ వెంటనే ప్రయోగానికి/టెస్టుకు అవసరమైన కోడ్‌ను ఐలా రాస్తుంది. తనతో కనెక్ట్ అయి ఉన్న మైక్రోస్కోపును ఆపరేట్ చేయడం మొదలుపెడుతుంది. ప్రయోగం/టెస్టు పూర్తయ్యాక, అందులోని డేటాను సైతం తానే సేకరిస్తుంది. ఆ డేటా ప్రకారం వెల్లడయ్యే ఫలితాలను స్వయంగా విశ్లేషిస్తుంది. ఫలితంగా నిపుణుల శ్రమ తగ్గుతుంది. విలువైన టైం, డబ్బు ఆదా అవుతాయి.

**100 ప్రయోగాల్లో 80 సక్సెస్**

'ఐలా ఏఐ ఏజెంట్‌ను ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్‌తో లింక్ చేసి మేం గత ఏడాది వ్యవధిలో దాదాపు 100 విభిన్న ప్రయోగాలు చేశాం. వాటిలో 80 ప్రయోగాలు సక్సెస్ అయ్యాయి. విభిన్న రకాల లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌లను ఉపయోగించి ఐలా పనితీరును అంచనా వేశాం. ఐలా స్వయంప్రతిపత్తితో పనిచేయగలదని మా ప్రయోగాల్లో తేలింది. ఐలా ఏఐ ఏజెంట్‌లోని సాఫ్ట్‌వేర్‌లో దాదాపు 4వేల పేజీల మాన్యువల్‌లు ఉన్నాయి. మనం ప్రాంప్ట్ ఇవ్వగానే, అది మాన్యువల్‌లోని అన్ని నిబంధనలను చదువుతుంది. ఆ తర్వాతే ప్రయోగాన్ని/టెస్టును మొదలుపెడుతుంది. అచ్చం ఒక సైంటిస్టులా బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా ప్రయోగంలోని ఒక్కొక్క స్టెప్‌ను పూర్తి చేస్తుంది. ప్రయోగం నిర్వహించే క్రమంలో ఏదైనా అనుమానం వస్తే, వెంటనే నిపుణుడికి తగిన సూచనలను పంపుతుంది. ఆ సూచనలను బట్టి నిపుణుడు సముచిత ప్రాంప్ట్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. తద్వారా ఆ ప్రయోగంలో భాగంగా ఉన్న విలువైన పరికరాలు దెబ్బతినే ముప్పు తప్పుతుంది. ఆటోమేషన్ టెక్నాలజీ ద్వారా 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్'తో ఏదైనా టెస్ట్ నిర్వహిస్తే ఫలితాలు తప్పుగా వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎందుకంటే ఆటోమేషన్ టెక్నాలజీలో ప్రయోగ నిర్వహణ నిబంధనలు ముందస్తుగా నిర్ణయమై ఉంటాయి. కానీ ఐలా ఏఐ ఏజెంట్ ప్రయోగం జరిగే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా ఒక మనిషిలా అప్పటికప్పుడు స్పందిస్తుంది. అందుకే ఇది విశ్వసనీయమైన, కచ్చితమైన ఫలితాలను ఇవ్వగలదు" అని ఐఐటీ దిల్లీలోని స్కూల్ ఆఫ్ ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్‌లోని పీహెచ్‌డీ స్కాలర్ ఇంద్రజీత్ మండల్ తెలిపారు.

**ఐలాతో మనుషుల కంటే నాలుగు రెట్లు ఎక్కువ ఉత్పాదకత**

'జీపీటీ, క్లాడ్, జెమిని, లామా లాంటి లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్‌లను వాస్తవ ప్రపంచ ప్రయోగశాల ప్రయోగాలకు అనుసంధానించి మేం ఐలాను తయారుచేశాం. అంతగా ఆర్థిక వనరులు, సాంకేతిక మౌలిక సదుపాయాలు లేని యూనివర్సిటీలు, ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, ల్యాబ్‌లు మనదేశంలో చాలానే ఉన్నాయి. ఐలా ఏఐ ఏజెంట్ వాటన్నింటి పాలిట ఒక వరం లాంటిది. చాలా ఆస్పత్రులు, ల్యాబ్‌లు భారీ వేతనాలను ఇచ్చి 'ఆటమిక్ ఫోర్స్ మైక్రోస్కోప్' (ఏఎఫ్ఎం)ను ఆపరేట్ చేయగల నిపుణులను భర్తీ చేసుకోలేవు. ఇలాంటి సంస్థలు ఐలా ఏఐ ఏజెంట్‌ను ఏఎఫ్ఎం మైక్రోస్కోప్‌కు లింక్ చేసుకొని వేగంగా, చౌకగా టెస్టులను చేయొచ్చు. మనుషుల కంటే నాలుగు రెట్లు ఎక్కువ ఉత్పాదకంగా పనిచేయడం ఐలా ప్రత్యేకత. దీన్ని ఇంధన, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లోనూ వాడొచ్చు" అని యార్డీ ఏఐ స్కూల్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ఎన్.ఎం. అనూప్ కృష్ణన్ తెలిపారు.

**'ఐలా' ఎంట్రీ ఇస్తే నిపుణుల కొరత ఉండదు**

'ఏఎఫ్ మైక్రోస్కోప్‌ను ఆపరేట్ చేయడం అనేది అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. దీని నిర్వహణపై ఓ వ్యక్తి పట్టు సంపాదించడానికి చాలా ఏళ్ల టైం పడుతుంది. కానీ ఈ పనిని ఐలా అవలీలగా చేయగలదు. ఆ మైక్రోస్కోపుతో ప్రయోగాన్ని/టెస్టును చేస్తూనే, లైవ్‌లో మనకు ఫీడ్‌బ్యాక్‌ను పంపగలదు. ప్రయోగ పరిస్థితులకు అనుగుణంగా ఆలోచించి, సందర్భోచితంగా స్పందించే నైపుణ్యం ఐలా ఏఐ ఏజెంట్‌లో ఉంది. అందుకే ఇది కూడా ఒక సైంటిస్టు లాంటిదే. ఫ్రెషర్‌గా చేరిన నిపుణుడికి ఐలాను అప్పగించినా, అత్యంత కచ్చితత్వంతో ప్రయోగాన్ని పూర్తి చేయగలదు. దీనివల్ల మార్కెట్‌లో ఉన్న నిపుణుల కొరత అనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది' అని యార్డీ ఏఐ స్కూల్ మెటీరియల్స్ సైన్స్ ప్రొఫెసర్ నిత్యానంద్ గోస్వామి విశ్లేషించారు..




# ఆర్టికల్ 370 రద్దు బీజేపీకి గర్వకారణం

**లఖ్‌నవూలో ప్రేరణస్థల్ ప్రారంభించిన ప్రధాని మోదీ-**

**శ్యామాప్రసాద్, దీన్‌దయాల్, వాజ్‌పేయీ విగ్రహాలతో ప్రేరణస్థల్**

**భారతమాత విగ్రహానికి నివాళులర్పించిన ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ : స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ అనుసరించిన విధానాలపై ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ మహనీయులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆర్టికల్ 370 గోడను కూల్చడం బీజేపీకి గర్వకారణమన్నారు. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన మంచి పనులన్నీ ఒకే కుటుంబానికి ఆపాదించారని విమర్శించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో రాష్ట్రీయ ప్రేరణస్థల్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ క్రమంలోనే దేశ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ, క్రిస్మస్ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో ఆనందం నింపాలన్నారు. అటల్‌జీ హయాంలోనే గ్రామగ్రామాన రోడ్ల నిర్మాణానికి బీజం పడిందన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. 2000 ఏడాది నుంచి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో 8 లక్షల కి.మీ మేర రోడ్ల నిర్మాణం జరిగాయని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలోనే దాదాపు 4 లక్షల కి.మీ మేర గ్రామాల్లో రోడ్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణం మరింత పుంజుకుందని, అటల్‌జీ హయాంలోనే దిల్లీలో మెట్రో ప్రారంభమైందని చెప్పారు. శ్యామాప్రసాద్, దీన్‌దయాల్, వాజ్‌పేయీ విగ్రహాలు గొప్ప స్ఫూర్తి ఇస్తాయి. డిసెంబర్ 25న ఇద్దరు మహనీయులు జన్మించారు. వాజ్‌పేయీ, మదన్‌మోహన్ మాలవీయ భారత ఏకత్వానికి కృషి చేశారు. ప్రేరణస్థల్ ప్రజల ప్రతి అడుగు జాతి నిర్మాణం దిశగా ఉండాలనే సందేశం ఇస్తుంది. ప్రజలందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. నేతల విగ్రహాలు ఎంత ఎత్తు ఉన్నాయో వాటి వల్ల కలిగే ప్రేరణ అంత కంటే గొప్పది. శ్యామాప్రసాద్, దీన్‌దయాల్ కలల సాకారానికి సంకల్పం తీసుకోవాలి. ప్రపంచం మొత్తం బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం చూసింది. బ్రహ్మోస్ క్షిపణులు లఖ్‌నవూలోనే తయారవుతున్నాయి. లఖ్‌నవూలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. మొబైల్, ఇంటర్నెట్ వాడే దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. 11 ఏళ్లలో భారత్ మరో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా మారింది. మొబైల్ ఫోన్లు ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. అని ప్రధానమంత్రి--నరేంద్ర మోదీ అన్నారు

# ఎల్ వి ఎం 3 -ఎం6 విజయవంతం- ప్రధాని మోడీ హర్షం

**భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను అభినందనలు**

**భారతదేశ హెవీ-లిఫ్ట్ ప్రయోగ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన ఎల్ వి ఎం 3**



న్యూఢిల్లీ : భారతదేశం అంతరిక్ష రంగంలో మరో చరిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. యువత శక్తి, శాస్త్రీయ నైపుణ్యం, స్వదేశీ సాంకేతికతల సమ్మేళనంతో భారత అంతరిక్ష కార్యక్రమం వేగంగా ముందుకు దూసుకుపోతోంది. తాజాగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన ఎల్ వి ఎం 3 -ఎం6 ప్రయోగం విజయవంతంగా పూర్తి కావడంతో, దేశం మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ఘన విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ, భారత అంతరిక్ష శాస్త్రవేత్తలు, ఇంజనీర్లను అభినందించారు.

భారతదేశం నుంచి ఇప్పటివరకు ప్రయోగించబడిన.. అత్యంత బరువైన ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి చేర్చడం ఈ ప్రయోగం ప్రత్యేకత. అమెరికాకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 అంతరిక్ష నౌకను దాని ఉద్దేశించిన కక్ష్యలో ఖచ్చితంగా ప్రవేశపెట్టిన ఈ మిషన్, భారతదేశ హెవీ-లిఫ్ట్ ప్రయోగ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఎల్ వి ఎం 3 రాకెట్ నమ్మకమైన పనితీరుతో మరోసారి తన సత్తా నిరూపించుకుంది. ఈ విజయంపై ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత యువత శక్తితో మన అంతరిక్ష కార్యక్రమం మరింత అభివృద్ధి చెందుతోంది, ప్రభావవంతంగా మారుతోంది అని పేర్కొన్నారు. ఎల్ వి ఎం 3 ద్వారా సాధించిన ఈ విజయం భవిష్యత్‌లో చేపట్టే గగన్‌యాన్ వంటి మానవ సహిత అంతరిక్ష మిషన్లకు బలమైన పునాదిగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. భారత అంతరిక్ష ప్రయాణంలో ఇది ఒక కీలక అడుగు అని వ్యాఖ్యానించారు.ప్రధాని ప్రకటనలో మరో ముఖ్య అంశం వాణిజ్య ప్రయోగ సేవల విస్తరణ. భారత్ ఇప్పటికే తక్కువ ఖర్చుతో, అత్యంత నమ్మకమైన ప్రయోగ సామర్థ్యాన్ని కలిగిన దేశంగా పేరు సంపాదించింది. ఇప్పుడు హెవీ-లిఫ్ట్ విభాగంలోనూ భారత్ తన స్థానాన్ని బలపరుస్తుండటంతో, ప్రపంచ వాణిజ్య ప్రయోగ మార్కెట్‌లో భారత పాత్ర మరింత విస్తరించనుంది. అంతర్జాతీయ భాగస్వామ్యాలు పెరగడం ద్వారా భారత్ ఒక కీలక గ్లోబల్ స్పేస్ హబ్‌గా మారుతోంది.ఎల్ వి ఎం 6 విజయం కేవలం సాంకేతిక విజయమే కాదు, ఆత్మనిర్భర్ భారత్ దిశగా సాగుతున్న ప్రయాణానికి ప్రతీకగా నిలుస్తోంది. స్వదేశీ రూపకల్పన, దేశీయ తయారీ, భారతీయ శాస్త్రవేత్తల నైపుణ్యం ఈ మూడింటి సమ్మేళనంతో భారత్ అంతరిక్ష రంగంలో స్వావలంబన సాధిస్తోందని ఈ ప్రయోగం మరోసారి నిరూపించింది. పెరిగిన సామర్థ్యం, స్వతంత్ర సాంకేతిక పరిజ్ఞానం రాబోయే తరాలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. భారత అంతరిక్ష రంగం ప్రస్తుతం శాస్త్రీయ పరిశోధనలకే పరిమితం కాకుండా, ఆర్థికాభివృద్ధికి దోహదపడే రంగంగా మారుతోంది. ఉపగ్రహ ప్రయోగాలు, కమ్యూనికేషన్, నావిగేషన్, భూవీక్షణ, వాణిజ్య సేవల ద్వారా భారత్ అంతర్జాతీయ మార్కెట్‌లో తన ముద్ర వేస్తోంది. ఎల్ వి ఎం 3 వంటి శక్తివంతమైన రాకెట్లు అందుబాటులోకి రావడంతో, భారీ ఉపగ్రహాల ప్రయోగాల్లో భారత్ కీలక పాత్ర పోషించనుంది. ఈ చారిత్రాత్మక విజయానికి వెనుక అహర్నిశలు శ్రమించిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని మోదీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి అంకితభావం వల్లే భారత్ అంతరిక్ష ప్రపంచంలో ఉన్నత స్థాయికి ఎదుగుతోందని ప్రశంసించారు. ఈ విజయం దేశ యువతకు స్ఫూర్తిగా నిలిచి, మరింత మంది అంతరిక్ష శాస్త్రం వైపు ఆకర్షితులయ్యేలా చేస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

# కువైట్‌లో ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు

కువైట్ కువైట్‌లోకి ఎంట్రీ, విజిట్ వీసాలపై సరికొత్త ఫీజులు విధించారు. కొత్త ఎగ్జిక్యూటివ్ నిబంధనల కింద ఈ వీసాలపై నెలకు 10 కువైటీ దినార్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబర్ 23 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి .ఈ కొత్త నిబంధనలు విజిటర్లు, ఇన్వెస్టర్లు, ఉద్యోగులు, రెసిడెంట్స్‌కు వర్తిస్తాయని కువైట్ హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. వీసా కేటగిరీల్లో నివాస ప్రక్రియను క్రమబద్ధీకరించే లక్ష్యంతో వీటిని తీసుకువచ్చారు. మరోవైపు విదేశీయులు తమ జననాల్ని నమోదు చేసుకోవడానికి 4 నెలల సమయం ఇచ్చారు. అది దాటితే జరిమానాలు విధించనున్నారు. మొదటి నెలలో రోజుకు 2 కువైటీ దినార్లు.. మొదటి నెల అనంతరం రోజుకు 4 కువైటీ దినార్లు చెల్లించాల్సి ఉంటుందని నిబంధనల్లో పేర్కొన్నారు. డొమెస్టిక్ వర్కర్స్‌కు ( సంబంధించిన నిబంధనలను అక్కడి ప్రభుత్వం రెగ్యులేట్ చేసింది. వారి వయసు 21-60 మధ్యలో ఉండాలి. యజమాని అభ్యర్థన మేరకు ఈ ప్రవేశ అనుమతులు జారీ చేస్తారు. ఈ రెసిడెన్సీ పర్మిట్ ఉన్న కార్మికులు నాలుగు నెలలపాటు కువైట్ వెలుపల ఉండేందుకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత స్పాన్సర్ .. ఆబ్సెన్స్ పర్మిట్‌కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. లేకపోతే రెసిడెన్సీ రద్దవుతుంది.

# 17ఏళ్ల తర్వాత ఢాకాకు తారిక్ రహమాన్

**ఉద్రిక్తతల వేళ బంగ్లాదేశ్‌లో కీలక పరిణామం-ఆందోళనలతో అట్టుడుకున్న పొరుగుదేశం**

ఢాకా : బంగ్లాదేశ్‌లో పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ( బీఎన్పీ) కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారిక్ రహమాన్ 17 ఏళ్ల తర్వాత లండన్ నుంచి స్వదేశానికి వచ్చారు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత...రాజకీయ సంక్షోభం సహా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఆయన ఢాకా రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఖలీదా జియా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నందున పార్లమెంటు ఎన్నికల్లో ప్రధానమంత్రి అభ్యర్థిగా తారిక్ రహమాన్ పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల విద్యార్థి నాయకుడు, భారత వ్యతిరేకి షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్య తర్వాత బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనలు



# చంద్రుడిపై అణువిద్యుత్ కేంద్రం

**పదేళ్లలో వి నిర్మాణానికి రష్యా కసరత్తు-- రష్యా-చైనా ఉమ్మడి పరిశోధనా కేంద్రానికి విద్యుత్ సరఫరా చేయటమే లక్ష్యం-**

**ఏరోస్పేస్ కంపెనీ లావొచ్‌కిన్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడి**

మాస్కో : చంద్రుడిపై అన్వేషణను మరింత విస్తరించేందుకు ప్రపంచ దేశాలు వరుసగా ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను చేపడుతున్నాయి. ఈ పోటీలో తాజాగా రష్యా మరో కీలక అడుగు వేసేందుకు సిద్ధమవుతోంది. జాబిల్లిపై రాబోయే పదేళ్లలోనే విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తోంది. తమ లూనార్ ప్రోగ్రామ్‌కు అవసరమైన విద్యుత్‌తో పాటు రష్యాచైనా సంయుక్త పరిశోధనా కేంద్రానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని వెల్లడించింది.

**పరిశోధనా కేంద్రాలకు అవసరమైన శక్తిని!**

రష్యా ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష పరిశోధనా సంస్థ రాస్కాస్‌మస్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. చంద్రుడిపై 2036 నాటికి విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రణాళికను రూపొందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు రష్యాకు చెందిన ప్రముఖ ఏరోస్పేస్ సంస్థ లావొచ్‌కిన్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. ఈ విద్యుత్ కేంద్రం ద్వారా చంద్రుడిపై పనిచేసే రోవర్లు, అబ్జర్వేటరీలు, భవిష్యత్‌లో ఏర్పాటు చేయనున్న పరిశోధనా కేంద్రాలకు అవసరమైన శక్తిని అందించాలన్నది రష్యా లక్ష్యంగా పెట్టుకుంది.

**చంద్రుడిపై దీర్ఘకాలిక పరిశోధనలకు!**

రష్యా చైనా కలిసి చంద్రుడిపై సంయుక్తంగా పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ కేంద్రానికి అవసరమైన మౌలిక వసతుల్లో విద్యుత్ సరఫరా కీలక పాత్ర పోషించనుంది. అందుకే ఈ విద్యుత్ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాస్కాస్‌మస్ పేర్కొంది. చంద్రుడిపై దీర్ఘకాలిక పరిశోధనలకు, అక్కడ మానవ కార్యకలాపాలు సాగించేందుకు స్థిరమైన విద్యుత్ వనరు అవసరమని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.

**అణు విద్యుత్ వినియోగంపై కూడా పలు దేశాల పరిశోధనలు**

అయితే, ఈ విద్యుత్ కేంద్రం స్వరూపం ఏంటన్నదానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇది అణువిద్యుత్ కేంద్రం అయ్యే అవకాశాలున్నాయని అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచారం చేస్తున్నాయి. చంద్రుడిపై సౌర విద్యుత్‌తో పాటు అణు విద్యుత్ వినియోగంపై కూడా పలు దేశాలు పరిశోధనలు చేస్తున్నాయి. అయితే, ఈ అంశంపై రష్యా సంస్థ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ప్రాజెక్టు రూపురేఖలు, భద్రతా అంశాలు, సాంకేతిక సవాళ్లపై మరిన్ని వివరాలు వెల్లడించాల్సి ఉంది.

**రష్యా కాస్త వెనకబడినట్లు!**

అంతరిక్ష పరిశోధనల్లో ఒకప్పుడు అగ్రగామిగా నిలిచిన రష్యాకు గొప్ప చరిత్ర ఉంది. 1961లోనే తమ వ్యోమగామి యూరి గగారిన్‌ను అంతరిక్షంలోకి పంపి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ఆ ఘనతతో అంతరిక్ష రంగంలో రష్యా పేరు చెరగని ముద్ర వేసింది. అయితే, గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా, చైనా వంటి దేశాలతో పోలిస్తే రష్యా కాస్త వెనకబడినట్లు కనిపిస్తోంది.

**రష్యా అంతరిక్ష ప్రోగ్రామ్‌పై విమర్శలు**

ఇటీవల చేపట్టిన కొన్ని ప్రతిష్ఠాత్మక ప్రయోగాలు కూడా ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోయాయి. 2023 ఆగస్టులో రష్యా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన లూనా-25 మిషన్ చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్‌కు ముందే విఫలమైంది. ఈ ఘటన రష్యా అంతరిక్ష ప్రోగ్రామ్‌పై విమర్శలకు దారి తీసింది. అయినప్పటికీ, చంద్రుడిపై తమ ఉనికిని బలపరిచేందుకు రష్యా కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతోంది.

**ప్రపంచ దేశాలకు గట్టి పోటీ**

మరోవైపు, అమెరికా, చైనా మాత్రమే కాకుండా ప్రైవేటు రంగం కూడా అంతరిక్ష పరిశోధనల్లో దూసుకెళ్తోంది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్ వరుస విజయాలతో ప్రపంచ దేశాలకు గట్టి పోటీ ఇస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న రష్యా ప్రణాళిక భవిష్యత్ అంతరిక్ష పోటీలో కీలక మలుపుగా మారే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆరావళి పర్వతాలపై కొనసాగుతున్న వివాదం

**మోదీ గ్లోబల్ టాక్, లోకల్ వాక్ మధ్య ఎలాంటి సంబంధం లేదు- - నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు**

న్యూఢిల్లీ : ఆరావళి పర్వతాలపై వివాదంపై రాజుకున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ మండిపడింది. ఆరావళి పర్వతాలపై కేంద్రం ఇచ్చిన కొత్త పునర్నిర్వచనం ప్రకారం 90 శాతం కంటే ఎక్కువ ప్రాంతాలకు రక్షణలో ఉండవని తెలిపింది. అంతేకాకుండా ఆ పర్వత శ్రేణులను మైనింగ్, రియల్ ఎస్టేట్, ఇతర కార్యకలాపాలకు ఉపయోగించవచ్చని ఆరోపించింది. పర్యావరణ సమస్యల విషయానికి వస్తే ప్రధాని నరేంద్ర మోదీ గ్లోబల్ టాక్, లోకల్ వాక్ మధ్య ఎటువంటి సంబంధం లేదని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ చట్టాలను బలహీనపరచడం, కాలుష్య నిబంధనలను సడలించడం ద్వారా ప్రభుత్వం పర్యావరణ సమతుల్యతపై నిర్ణయాత్మక దాడిని చేస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. మోదీ సర్కార్ ఇప్పుడు 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ఆరావళి పర్వతాలను మాత్రమే రక్షించబోతోందన్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా అధికారిక డేటా ప్రకారం, ఆరావళి కొండలలో 8.7 శాతం మాత్రమే 100 మీటర్ల కంటే ఎత్తైనవి ఉన్నాయని తెలిపారు. దీని అర్థం ఏంటంటే కేంద్రం ఇచ్చిన కొత్త పునర్నిర్వచనం ప్రకారం ఆరావళి పర్వతాల్లో 90 శాతానికి పైగా రక్షణలో ఉండవన్నారు. ఇప్పటికే నాశనమైన పర్యావరణ వ్యవస్థను మరింత దెబ్బతీసే మైనింగ్, రియల్ ఎస్టేట్, ఇతర కార్యకలాపాలకు వాటిని వాడే అవకాశం ఉందని ఆరోపించారు. ఈ స్పష్టమైన, సరళమైన సత్యాన్ని కప్పిపుచ్చలేమని ఎద్దేవా చేశారు.

కాలుష్య ప్రమాణాలను సడలించడం, పర్యావరణం, అటవీ చట్టాలను బలహీనపరచడం, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్, పర్యావరణానికి సంబంధించిన ఇతర సంస్థలను నిర్వీర్యం చేయడం వంటివి కేంద్ర సర్కారు చేస్తోంది. పర్యావరణ సమతుల్యతపై మోదీ సర్కార్ దృఢ నిశ్చయంతో దాడి చేసిందనడానికి ఆరావళి పర్వతాలు మరొక ఉదాహరణ. పర్యావరణ సమస్యల విషయానికి వస్తే ప్రధాని మోదీ ప్రపంచ చర్చకు, ఆయన లోకల్ వాక్కు మధ్య ఎలాంటి సంబంధం లేదు అని జైరాం రమేశ్ తెలిపారు.

ఆరావళి పర్వతాల విషయంలో కేంద్ర ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరావళి పర్వత శ్రేణుల్లో రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా నిషేధం విధించింది. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆ శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది.

**ఆ రాష్ట్రాల సీఎస్లకు లేఖలు**

ఈ క్రమంలో హరియాణా, రాజస్థాన్, గుజరాత్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ ఒక లేఖ రాసింది. టి.ఎన్. గోదావర్మన్ తిరుముల్పాద్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో రిట్ పిటిషన్ (సివిల్) నెం.202/1995కు సంబంధించి 2025 నవంబర్ 20 నాటి తీర్పులో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశానికి అనుగుణంగా, ఆరావళి పర్వత శ్రేణుల్లో కొత్త మైనింగ్ లీజుల మంజూరుపై నిషేధం, కొనసాగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై కఠినమైన నియంత్రణ గురించి ఈ లేఖలో ప్రస్తావించింది. సుస్థిర మైనింగ్ నిర్వహణ ప్రణాళిక (ఎంపీఎస్ఎం) సిద్ధమయ్యే వరకు ఆరావళి ప్రాంతంలో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయొద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇందులో గుర్తు చేసింది. మరోవైపు, ఆరావళి శ్రేణుల్లో ఇంకా ఏయే ప్రాంతాలు, జోన్లలో తవ్వకాలను నిషేధించడం అవసరమో గుర్తించాలని భారత అటవీ పరిశోధన, విద్యా మండలి (ఐసీఎఫ్ఆర్ఈ)కి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ లేఖ రాసింది.

**గుజరాత్ మంత్రి ఏమన్నారంటే?**

ఆరావళి పర్వత శ్రేణుల పరిరక్షణ, వాటి స్థిరమైన అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గుజరాత్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అర్జున్ తెలిపారు. ఆరావళి పర్వత శ్రేణిలోని నిషేధిత జోన్లలో మైనింగ్ ను పూర్తిగా నిషేధిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అటవీ ప్రాంతాలు, పర్యావరణ ప్రాంతాలను రక్షించడానికి తమ సర్కార్ పూర్తిగా అంకితభావంతో ఉందన్నారు. గుజరాత్ లోని వివిధ జిల్లాల్లో విస్తరించి ఉన్న ఆరావళి పర్వత శ్రేణి, దానికి అనుకుని ఉన్న అటవీ ప్రాంతాల్లో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ కు అనుమతి ఇవ్వలేదన్నారు. భవిష్యత్తులో కూడా అలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా, ఆరావళి కొండల కొత్త నిర్వచనం, పరిరక్షణకు సంబంధించిన అన్ని అంశాలను గుజరాత్ ప్రభుత్వం అమలు చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రక్షిత ప్రాంతాలు, పర్యావరణహితమైన జోన్లు, రిజర్వ్ ప్రాంతాలు, చిత్తడి నేలలు వంటి చోట్ల రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ ను పూర్తిగా నిషేధిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక లక్ష్యం అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా అని తెలిపారు.



తద్వారా భవిష్యత్ తరాలు సురక్షితమైన, గ్రీన్ గుజరాత్ను వారసత్వంగా పొందుతాయన్నారు.

**మోదీ గ్లోబల్ టాక్, లోకల్ వాక్ మధ్య ఎలాంటి సంబంధం లేదు- ఆరావళి వివాదం వేళ కాంగ్రెస్ ఎద్దేవా**

ఆరావళి పర్వతాలపై కొనసాగుతున్న వివాదం- నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు- పర్యావరణ పరిరక్షణ చట్టాలను బలహీనపరచడం ద్వారా ప్రభుత్వం పర్యావరణ సమతుల్యతపై నిర్ణయాత్మక దాడిని చేస్తోందని వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : ఆరావళి పర్వతాలపై వివాదంపై రాజుకున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ మండిపడింది. ఆరావళి పర్వతాలపై కేంద్రం ఇచ్చిన కొత్త పునర్నిర్వచనం ప్రకారం 90 శాతం కంటే ఎక్కువ ప్రాంతాలకు రక్షణలో ఉండవని తెలిపింది. అంతేకాకుండా ఆ పర్వత శ్రేణులను మైనింగ్, రియల్ ఎస్టేట్, ఇతర కార్యకలాపాలకు ఉపయోగించవచ్చని ఆరోపించింది. పర్యావరణ సమస్యల విషయానికి వస్తే ప్రధాని నరేంద్ర మోదీ గ్లోబల్ టాక్, లోకల్ వాక్ మధ్య ఎటువంటి సంబంధం లేదని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

పర్యావరణ పరిరక్షణ చట్టాలను బలహీనపరచడం, కాలుష్య నిబంధనలను సడలించడం ద్వారా ప్రభుత్వం పర్యావరణ సమతుల్యతపై నిర్ణయాత్మక దాడిని చేస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. మోదీ సర్కార్ ఇప్పుడు 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ఆరావళి పర్వతాలను మాత్రమే రక్షించబోతోందన్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా అధికారిక డేటా ప్రకారం, ఆరావళి కొండలలో 8.7 శాతం మాత్రమే 100 మీటర్ల కంటే ఎత్తైనవి ఉన్నాయని తెలిపారు. దీని అర్థం ఏంటంటే కేంద్రం ఇచ్చిన కొత్త పునర్నిర్వచనం ప్రకారం ఆరావళి పర్వతాల్లో 90 శాతానికి పైగా రక్షణలో ఉండవన్నారు. ఇప్పటికే నాశనమైన పర్యావరణ వ్యవస్థను మరింత దెబ్బతీసే మైనింగ్, రియల్ ఎస్టేట్, ఇతర కార్యకలాపాలకు వాటిని వాడే అవకాశం ఉందని ఆరోపించారు. ఈ స్పష్టమైన, సరళమైన సత్యాన్ని కప్పిపుచ్చలేమని ఎద్దేవా చేశారు.

# వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యం

న్యూఢిల్లీ : భారత్ అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటు చేసుకుంది. అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, భారత్‌లో అమెరికా రాయబారిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమవుతున్న సెర్జియో గోర్‌తో ఫ్లోరిడాలోని ప్రముఖ రిసార్ట్ మార్-ఎ-లాగోలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల బలోపేతం, ద్వైపాక్షిక భాగస్వామ్యంపై విస్తృతంగా చర్చించినట్లు వినయ్ మోహన్ క్వాత్రా వెల్లడించారు.

**ఉమ్మడి లక్ష్యంపై విస్తృతంగా చర్చలు!**

ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. మార్-ఎ-లాగోలో సెర్జియో గోర్‌తో కలవడం ఆనందంగా ఉంది. భారత్ అమెరికా వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే మా ఉమ్మడి లక్ష్యంపై విస్తృతంగా చర్చించాం. అలాగే ఆయన భారత్‌లో అమెరికా రాయబారిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, ద్వైపాక్షిక భాగస్వామ్యానికి సంబంధించిన ప్రణాళికలు, ప్రాధాన్య అంశాలపై కూడా మాట్లాడాం అని పేర్కొన్నారు.

**వినయ్ మోహన్ క్వాత్రాను కలవడం ఎప్పుడూ ఆనందమే!**

ఇక ఈ సమావేశంపై సెర్జియో గోర్ కూడా సానుకూలంగా స్పందించారు. ఆయన కూడా ఎక్స్లో పోస్టు చేస్తూ, అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రాను కలవడం ఎప్పుడూ ఆనందమే. మార్-ఎ-లాగోకు ఇది ఆయన తొలి సందర్శన అని తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

**వాణిజ్య చర్చలు మరింత ప్రాధాన్యం!**

క్రిస్మస్ సందర్భంగా సెర్జియో గోర్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కూడా కలిసినట్లు తెలుస్తోంది. మార్-ఎ-లాగోలో జరిగిన ఈ భేటీలు, ప్రస్తుతం కొనసాగుతున్న భారత్ అమెరికా వాణిజ్య చర్చలకు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రస్తుతం భారత్, అమెరికా మధ్య కీలక వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. భారత వస్తువుల దిగుమతులపై అమెరికా విధించిన కొన్ని సుంకాల (టారిఫ్‌లు) నేపథ్యంలో, ఈ వాణిజ్య చర్చలు మరింత ప్రాధాన్యం పొందాయి. ఈ నేపథ్యంలో రెండు దేశాలు త్వరలోనే ఒక కీలక వాణిజ్య ఒప్పందాన్ని తుది దశకు తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. ఈ ఒప్పందం ద్వారా వాణిజ్య అడ్డంకులు తగ్గించడం, పెట్టుబడులను ప్రోత్సహించడం, ఉద్యోగావకాశాలు పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు.

**సాధారణ కాన్సులర్ సేవలు అందుబాటులో ఉండవు**

ఇదిలా ఉండగా, క్రిస్మస్ పండుగ వేడుకల నేపథ్యంలో భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక ప్రకటన చేసింది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటిస్తూ అమెరికా అధ్యక్షుడు జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వుల మేరకు, భారత్‌లోని అమెరికా ఎంబసీతో పాటు కాన్సులేట్లు డిసెంబర్ 24 నుంచి 26 వరకు మూసివేయనున్నట్లు వెల్లడించింది. ఈ మూడు రోజుల పాటు సాధారణ కాన్సులర్ సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేసింది.

ఈ మేరకు అమెరికా ఎంబసీ ఎక్స్లో ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రెసిడెన్షియల్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, డిసెంబర్ 24, 2025 (బుధవారం) నుంచి డిసెంబర్ 26, 2025 (శుక్రవారం) వరకు భారత్‌లోని అమెరికా ఎంబసీ, కాన్సులేట్లు మూసివేయబడతాయి. ఈ తేదీల్లో సాధారణ కాన్సులర్ సేవలు అందుబాటులో ఉండవు అని ఆ ప్రకటనలో పేర్కొంది. విదేశీ వీసాలు, పాస్‌పోర్ట్ సేవలు, ఇతర కాన్సులర్ అవసరాల కోసం అమెరికా ఎంబసీపై ఆధారపడే వారికి ఇది తాత్కాలిక అసౌకర్యంగా మారనుంది. అయితే అత్యవసర సేవలకు సంబంధించిన వివరాలను అవసరమైతే ముందుగా తెలుసుకోవాలని ఎంబసీ సూచించింది.




# వచ్చే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

## నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్లకే ఇంటర్ హాల్‌టికెట్లు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు 2026 వచ్చే ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు పలు వినూత్న చర్యలు చేపట్టనుంది. విద్యార్థులు హాజరు, గైర్హాజరుల వివరాలను మాత్రమే ప్రతిరోజూ తల్లిదండ్రుల ఫోన్లకు సందేశాలు పంపిస్తున్న బోర్డు.. తాజాగా విద్యార్థుల హాల్ టికెట్లను కూడా వారి ఫోన్లను పంపించనున్నారు. ఫిబ్రవరి 25 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో 45 రోజుల నుంచి రెండు నెలల ముందే తల్లిదండ్రుల వాట్సప్ నెంబర్కు వారి పిల్లల హాల్టికెట్లను పంపనున్నారు. హాల్టికెట్ నంబర్, పరీక్షా కేంద్రం వివరాలు, అలాగే ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుంది.. వంటి వివరాలు తల్లిదండ్రులకు తెలియజెప్పడమే దీని ప్రధాన ఉద్దేశమని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. విద్యార్థుల్లో అధిక మంది తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. సెకండ్ ఇయర్ హాల్టికెట్లపై మాత్రం ఫస్టియర్ మార్కుల లింక్ జారీ చేస్తారు. దీంతో విద్యార్థులు ఫస్టియర్లో ఏ సబ్జెక్టుల్లో పాసయ్యారు? వేటిలో తప్పారో వంటి వివరాలు తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ చదువుతున్న మొత్తం 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్లకు పంపించనున్నారు. అలాగే ఈ సారి జరగబోయే పరీక్షలకు ప్రింటర్ నుంచి నేరుగా జిల్లా కేంద్రాలకే ఇంటర్ ప్రశ్నాపత్రాలను తరలించనున్నారు. అలాగే ప్రశ్నపత్రాలను తరలించే వాహనాలకు జీపీఎస్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. దాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తారు.

# తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాలకు నోటిఫికేషన్

## 198 పోస్టులకు రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు

## మరో కొత్త నోటిఫికేషన్ జారీ




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు సర్కార్ తీపికబురు చెప్పింది. తెలంగాణ స్టేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ 198 పోస్టులకు రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు మరో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు గురువారం డిసెంబర్ 25 ప్రకటన జారీ చేసింది. మొత్తం పోస్టుల్లో రవాణా కార్యకలాపాల పర్యవేక్షణకు సంబంధించి 84 ట్రాఫిక్ సూపర్ వైజర్స్ ట్రైనీలు (టీఎస్టీ), వాహనాల ఫిట్నెస్, మెకానికల్ పనుల పర్యవేక్షణ కోసం 114 మెకానికల్ సూపర్ వైజర్స్ ట్రైనీ (ఎంఎస్టీ) పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ప్రకటన జారీ చేసింది. ఈ పోస్టులకు ఆన్లైన్ దరఖాస్తులు డిసెంబర్ 30, 2025వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఎవరైనా జనవరి 20, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ. 27,080 నుంచి రూ.81,400 వరకు జీతంగా చెల్లిస్తారు. జీతంతోపాటు ఇతర అలవెన్సు కూడా అందుతాయి. అర్హత కలిగిన అభ్యర్థులు టీఎస్ఎల్పీఆర్బీ అధికారిక వెబ్సైట్ సందర్శించి డిసెంబరు 30వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 2026 జనవరి 20వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, అప్లికేషన్ ఫీజు, పరీక్షా విధానం, సిలబస్, ఫిజికల్ టెస్టులు వంటి ఇతర వివరాలను వివరణాత్మక నోటిఫికేషన్ విడుదలైన తర్వాత క్షుణ్ణంగా చదువుకోవచ్చు. అందిన సమాచారం మేరకు ట్రాఫిక్ సూపర్వైజర్ పోస్టులకు ఏదైనా డిగ్రీలో అర్హత ఉంటే సరిపోతుంది. మెకానికల్ సూపర్వైజర్ పోస్టులకు మాత్రం సంబంధిత ఇంజనీరింగ్ విభాగంలో డిప్లొమా లేదా డిగ్రీలో అర్హత ఉంటే సరిపోతుంది.

# నల్గొండ బీజేపీలో విభేదాలు

## ఇరువర్గాల పరస్పర దాడి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: నల్గొండ బీజేపీలోని రెండు వర్గాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీ తరఫున గెలిచిన 17 మంది సర్పంచ్లకు సన్మానం విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో ఆ పార్టీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దీంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. బీజేపీ నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణంతో ఆ పార్టీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. దీనిపై జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

# మందుబాబులకు అలర్ట్

- న్యూ ఇయర్ వేడుకలు
- హైదరాబాద్‌లో ప్రత్యేక తనిఖీలు




తెలంగాణ బ్యూరోప్రతినిధిః నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు డిసెంబర్ 31 వరకు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. తొలి రోజే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 304 మంది పట్టుబడ్డారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. మేడిపల్లి పోలీసులతో కలిసి ఈగల్ టీమ్ సిబ్బంది మేడిపల్లిలో గంజాయి పెడ్లర్లపై దాడులు నిర్వహించారు. పృథ్వీరాజ్, రాహుల్, అక్రం, షఫీలను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పృథ్వీరాజ్ హైదరాబాద్ చెంగిచర్ల వాసిగా గుర్తించారు. కొవిడ్ తర్వాత ఉపాధి కోల్పోయిన ఇతను ఒడిశా నుంచి హైదరాబాద్కు గంజాయి సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు పై ముగిసిన విచారణ
- ఈ కేసులో నిందితులందరితో కలిపి ప్రభాకర్ రావును విచారించిన సిట్ అధికారులు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్కు పిలిపించారు. ప్రణీత్రావు, భుజంగరావు, రాధాకిషన్రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించారు. గురువారంతో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగియటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేసింది సిట్. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. నేటితో ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. నేడు శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్డ్రైవ్పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

# క్యాట్‌లో 12 మందికి టాప్ స్కోర్

## ఈసారి టాపర్లలో తెలుగు రాష్ట్రాల నుంచి నిల్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక ఐఐఎంలు, మేనేజ్మెంట్ సంస్థల్లో ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్టు (క్యాట్) 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. క్యాట్ ఫలితాల్లో మొత్తం 12 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. అయితే ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు కూడా వంద శాతం స్కోర్ సాధించ లేకపోవడం గమనార్హం. గత ఏడాది 100 పర్సంటైల్ స్కోర్ పొందిన 14 మందిలో తెలంగాణ విద్యార్థులు ఇద్దరు, ఏపీ అభ్యర్థి ఒకరు చోటు దక్కించుకున్నారు. 100 పర్సంటైల్ సాధించిన 12 మందిలో ఇద్దరు అమ్మాయిలున్నారు. అలాగే ఈ 12 మందిలో ఏకంగా 9 మంది ఇంజనీరింగ్ బ్యాక్గ్రౌండ్ లేనివారే కావడం విశేషం. టాపర్లలో ముగ్గురు మాత్రమే ఇంజనీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. గతానికి భిన్నంగా ఈసారి నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఎక్కువ మంది టాపర్లుగా నిలవడం విశేషం. ఆ తర్వాత ర్యాంకుల్లో అంటే 99.99 పర్సంటైల్ సాధించిన వారు 26 మంది ఉన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరు మాత్రమే ర్యాంకు సాధించారు. కాగా ఈ ఏడాది నవంబరు 30వ తేదీన క్యాట్ 2025 పరీక్ష దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిదే. ఈ పరీక్ష ఫలితాలను ఐఐఎం కోజికోడ్ తాజాగా విడుదల చేసింది. మొత్తం 2.95 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. ఇందులో 2.58 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 97 వేల మంది అమ్మాయిలు, 1.61 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు. టాపర్ల పేర్లను త్వరలోనే వెల్లడించనున్నారు. క్యాట్ స్కోర్ ఆధారంగా ఆయా ఐఐఎంలు ఇంటర్వ్యూ నిర్వహించి సీట్లు కేటాయిస్తాయి. 96 ఆపై పర్సంటైల్ వచ్చిన వారికి ఓపెన్ కేటగిరీలో అంటే




రిజర్వేషన్ లేకున్నా ఐఐఎంల్లో సీటు కేటాయించనున్నారు. రిజర్వేషన్ ఉన్న వారికి 90కిపైగా పర్సంటైల్ దక్కినవారికే సీట్లు కేటాయించనున్నారు. మొత్తం 22 ఐఐఎంలతోపాటు దేశ వ్యాప్తంగా 93 ఇతర విద్యా సంస్థలు క్యాట్ స్కోర్ ఆధారంగా సీట్లను కేటాయిస్తాయి.

# యూట్యూబ్, డిజిటల్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

## తెలంగాణ టీవీ ఫౌండర్, చైర్మన్,గుజ్జ సత్యం డిమాండ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మీడియా అక్రిడిటేషన్ కార్డులను యూట్యూబ్ డిజిటల్ ఛానెళ్లను నడిపించే జర్నలిస్టులకు కూడా అందించాలని, సమగ్ర మీడియా ప్రాతినిధ్యం కోసం కార్డుల సంఖ్యను పెంచాలని తెలంగాణ టీవీ ఫౌండర్, చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. డిజిటల్ మీడియా వేగవంతమైన మార్పులతో సాంప్రదాయ మీడియా సరిహద్దులు అంతరించిపోతున్న నేపథ్యంలో ఈ చర్యలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా పరిశ్రమలో డిజిటల్ పరివర్తన తీవ్రంగా జరుగుతోంది. ప్రింట్, టెలివిజన్, ఆన్లైన్ ప్లాట్ఫామ్ల మధ్య తేడాలు మాయమ వుతున్నాయి. యూట్యూబ్ ఛానెళ్లు రియల్ టైమ్ వార్తలు, దర్యాప్తు రిపోర్టింగ్, ప్రజా సమస్యలపై చర్చలకు శక్తివంతమైన సాధనాలుగా మారాయి. తెలంగాణలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మిలియన్ల మంది ప్రేక్షకులను చేరుకుంటున్న ఈ ఛానెళ్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాకు పూరకంగా పనిచేస్తున్నాయి. 'యూట్యూబ్ జర్నలిస్టులను అక్రిడిటేషన్ నుంచి మినహాయించడం వివక్షాపూరితమే కాకుండా, ప్రజాస్వామ్యంలో ప్రెస్ స్వేచ్ఛ, సమగ్రత సూత్రాలను దెబ్బతీస్తుంది' అని గుజ్జ సత్యం అన్నారు. 'ఈ డిజిటల్ యోధులు వ్యక్తిగత ప్రమాదాలను ఎదుర్కొంటూ నిజాన్ని ముందుకు తీసుకొస్తున్నారు. ప్రభుత్వం వారి పాత్రను గుర్తించి అక్రిడిటేషన్ సౌకర్యాలను విస్తరించాలి. రాష్ట్రంలో పెరుగుతున్న మీడియా ప్రొఫెషనల్స్ సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత కోటాను పెంచాలి. అర్హులైన జర్నలిస్టు ఎవరూ మిగిలిపోకుండా చూడాలి' అని ఆయన కోరారు. తెలంగాణలో యూట్యూబ్ ఛానెళ్లు వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పాలనాంశాలపై దృష్టి సారిస్తున్నాయి. చాలా ఛానెళ్లు ఫ్యాక్ట్ చెకింగ్, నీతిబద్ధమైన రిపోర్టింగ్తో ప్రొఫెషనల్ మార్గంలో నడుస్తున్నాయి. కానీ అక్రిడిటేషన్ లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రెస్ మీట్లు, అధికారిక సమాచారానికి ప్రవేశం లభించడం లేదు. యూట్యూబ్ ఆపరేటర్లను చేర్చడం ద్వారా మీడియాలో న న్యాయం, వైవిధ్యం పెరుగుతాయి. డిజిటల్ మీడియా వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని అక్రిడిటేషన్ కార్డుల సంఖ్యను కనీసం 30%-% 50 శాతం పెంచాలని సత్యం సూచించారు. సమాచార, ప్రజా సంబంధాల శాఖ కింద కొత్త కార్డుల జారీ సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ డిమాండ్ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు ఈ అంశాన్ని పాలసీ చర్చల్లో చర్చించి ప్రాధాన్యత ఇవ్వాలని గుజ్జ సత్యం కోరారు.

# మారిన ఆర్ఆర్‌బీ గ్రూప్ డీ పరీక్ష తేదీలు

## జనవరి 8, 9, ఫిబ్రవరి 2, 3, 4, 5, 6, 9, 10 తేదీల్లో పరీక్షలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో గ్రూప్ డీ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న సీబీటీ 1 పరీక్ష తేదీల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ మారిన పరీక్షల తేదీలకు సంబంధించిన కొత్త షెడ్యూల్ను విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 16 వరకు జరగాల్సిన ఆర్ఆర్బీ గ్రూడ్ డీ పరీక్షలు.. జనవరి 8, 9, ఫిబ్రవరి 2, 3, 4, 5, 6, 9, 10 తేదీల్లో నిర్వహించనున్నట్లు తన ప్రకటనలో తెలిపింది. గతంలో జారీ చేసిన పాత షెడ్యూల్ ప్రకారం.. జనవరి 2026 1 నుంచి 16 వరకు గ్రూప్ డీ పరీక్షలు జరగాల్సి ఉంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు జనవరి 8, 9, ఫిబ్రవరి 2, 3, 4, 5, 6, 9, 10లో జరుగుతాయి. ఇక ఈ పరీక్షలకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్ విడుదల తేదీని కూడా ఆర్ఆర్బీ వెల్లడించింది. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం ఏ నగరంలో ఉందో తెలుసుకునే ఎగ్జామ్ సిటీ ఇంటిమేషన్ స్లిప్పు పరీక్ష తేదీకి సరిగ్గా 10 రోజుల ముందు అధికారిక వెబ్సైట్ల ద్వారా పొందవచ్చు. అంటే జనవరి 8న పరీక్ష ఉన్నవారికి డిసెంబర్ 29 నాటికి సిటీ ఇంటిమేషన్ స్లిప్ అధికారిక వెబ్సైట్లో అందుబాటులోకి వస్తుంది. ఇక అడ్మిట్ కార్డులు పరీక్షకు నాలుగు రోజుల ముందు వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు.

ఆర్ఆర్బీ ఎన్టీపీసీ 2024 సీబీటీ 2 పరీక్షల కీ విడుదల.. ఫలితాలు ఎప్పుడంటే?

ఆర్ఆర్బీ ఎన్టీపీసీ అండర్ గ్రాడ్యుయేట్ 2024 సీబీటీ 2 పరీక్షల ప్రాథమిక ఆన్సర్ కీని తాజాగా రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ విడుదల చేసింది. కీతో పాటు ప్రశ్నపత్రం, రెస్పాన్సీట్లను కూడా ఆర్ఆర్బీ పొందుపరిచింది. ఆన్సర్ కీపై అభ్యంతరాలను రూ.50 చెల్లించి డిసెంబర్ 30 వరకు తెలువచ్చని బోర్డు ప్రకటించింది. సీబీటీ 2 పరీక్ష డిసెంబర్ 20న దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఆన్లైన్ విధానంలో జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం 51,978 మంది అభ్యర్థులు సీబీటీ 2 పరీక్షకు ఎంపికయ్యారు. గత ఏడాది మొత్తం 3,445 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలవగా ఇంటర్ అర్హతతో అండర్ గ్రాడ్యుయేట్ కేటగిరీలో కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్, అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, ట్రైన్స్ క్లర్క్ పోస్టులను ఈ భర్తీ ప్రక్రియ కొనసాగుతుంది.




# ప్రధాని మోడీతోనే బీసీలకు న్యాయం

- దేశవ్యాప్తంగా బీసీల ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైంది
- ప్రతి ఒక్క బీసీ తమ ఆత్మ గౌరవ పోరాటంగా ముందుకు రావాలి
- పార్టీలకతీతంగా బీసీ బిల్లు సాధనకు కృషి చేయాలి
- దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీల పక్షపాతి
- మోడీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని యావత్ దేశం నమ్ముతుంది
- ఈ దశలో ఉక్కు సంకల్పంతో బీసీ లందరూ ఏకతాటిపైకొచ్చి బీసీ బిల్లు కోసం పోరాడాలి
- ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం
- ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని మోడీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని, ఈ దశలో ఉక్కు సంకల్పంతో బీసీ లందరూ ఏకతాటిపై కొచ్చి బీసీ బిల్లు కోసం పోరాడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆంధ్రప్రదేశ్లో త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ వేదికగా బీసీ కుల సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశానికి దాదాపు 50పైగా బీసీ కుల సంఘాలు, కుల సంఘాల ముఖ్య నాయకులు హాజరైనారు ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభ అధ్యక్షత వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరై బీసీ కుల సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు సాధించే ఉద్యమం దేశవ్యాప్తంగా ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైనదని ప్రతి ఒక్క బీసీ తమ ఆత్మ గౌరవ పోరాటంగా దీరిన భావించి బీసీ బిల్లు సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీల పక్షపాతని మోడీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని యావత్ దేశం నమ్ముతుందని ఈ దశలో ఉక్కు సంకల్పంతో బీసీ లందరూ ఏకతాటిపై కొచ్చి బీసీ బిల్లు కోసం పోరాడాలని పిలుపునిస్తున్నాను త్వరలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ అధ్యక్షతన విశాఖపట్నం తిరుపతి విజయవాడ వేదికలుగా బీసీ కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని తదుపరి బీసీ కుల సంఘాల ముఖ్య నాయకులు అన్ని సంఘాలను కలుపుకొని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటన చేయబోతున్నామని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై బీసీ కుల సంఘాలకు సంపూర్ణ విశ్వాసం ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్రస్థాయిలో కులగలను ప్రక్రియ ప్రారంభించి బీసీల జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని కోరుతున్నాను. పూర్తిస్థాయిలో బీసీ కార్పొరేషన్లు ప్రకటించాలి వాటికి జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరుతున్నామని కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులందరూ బీసీల హక్కులపై స్పందించాలని కుల గణన ప్రక్రియ ప్రారంభించి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా ముఖ్యమంత్రిని కలిసి చర్చలు జరపాలని కోరుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజనలో బీసీలకు న్యాయం జరగాలంటే కులగనున్న ప్రక్రియ సక్రమంగా జరగాలి కాబట్టి ఆంధ్రప్రదేశ్లో ఉన్న 139 పైగా కుల సంఘాలు కులగరణ కోసం ఎదురుచూస్తున్నాయని కుల గణన తేదీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కుల సంఘాల నాయకులు 1. జక్క శ్రీనివాస్ యాదవ్, యార్లగడ్డ సందీప్, ఎల్ల బాబు, తోకల రవి, ఆకునూరు సుబ్బారావు నాగేంద్ర, వీరన్న తో పాటు పలువురు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఎంఎస్ రాష్ట్ర నూతన కార్యాలయం ప్రారంభం

## కోల్ ఇండియా చైర్మన్ కే. లక్ష్మా రెడ్డికి ఉద్యోగుల సమస్యలను తెలిపిన జీ వెంగళ్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులో బీఎంఎస్ రాష్ట్ర నూతన కార్యాలయం గురువారం నాడు కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి కోల్ ఇండియా ఛైర్మన్ , బీఎంఎస్ జాతీయ నాయకులు కే. లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సమస్యలను ఏపీజీబీ జనరల్ సెక్రటరీ జీ. వెంగళ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, అలాగే కే. లక్ష్మా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. 2025 మే 1 వ తేదీ నుండి ఆంధ్ర ప్రదేశ్ లో నాలుగు బ్యాంకులను విలీనం చేసి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ గా మారింది. ఇందులో ఏపీజీబీ తో పాటు సప్తగిరి గ్రామీణ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ , శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) లను కలిపి ఏపీజీబీ గా ఏర్పడింది. ఇటీవల విజయవాడ లో శ్రీశైలం దేవస్థాన బోర్డు చైర్మన్ పి రమేష్ నాయుడు ను వెంగళ రెడ్డి కూడా కలిసి ఈ మధ్య సెంట్రల్ గవర్నమెంట్ అప్రూవ్ చేసిన 2000 కోట్ల రూపాయల నిధులను మన ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేయమని కోరామని, చైర్మన్ ఇందుకు సానుకూలంగా స్పందించినప్పటికీ ఇంకా కార్యరూపం దాల్చలేదని వారు గుర్తు చేశారు. ఏపీజీబీ రిటైరీ సమస్యలను ఈ ఏడాది డిసెంబర్ 31 లోగా పరిష్కరించాలని, లేని పక్షంలో సమస్యలపై యూనియన్ బ్యాంక్ ఆంఫ్ ఇండియా హెడ్ ఆఫీస్ బొంబాయి కి, అలాగే



డీఎఫ్ఎస్ కు తమ సమస్యలు నివేదించి అవసరమైతే ఫిర్యాదు చేస్తామని బీఎంఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ జాతీయ నాయకులు కే. లక్ష్మా రెడ్డి తో పాటు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీ. శశికాంత్ , బీఎంఎస్ ఏపీజీబీ యూనిట్ జనరల్ సెక్రటరీ జీ. వెంగళ్ రెడ్డి, బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగుల అధ్యక్షులు రాఘవ రావు తదితరులు పాల్గొన్నారు.



# కలర్స్

LIFE IS A RAINBOW



# అంతర్జాతీయ వేదికపై

# భారత్ గర్జనలు

రౌండప్ 2025

## సువర్ణ అధ్యాయంగా నిలిచిన 2025
## దేశ విదేశాలలో జరిగిన పలు అంశాలపై విశ్లేషణ

2025లో భారతదేశం ఒక శక్తివంతమైన దేశంగా ఎదిగింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం విశేషం. అంతేకాకుండా గత కొన్నేళ్లుగా అంతరిక్ష రంగంలో కీలక మిషన్‌లు చేపడుతున్న భారత్.. ఈ ఏడాదిలో సొంతంగా ఉపగ్రహాలను జోడించే స్పేస్ డాకింగ్ టెక్నాలజీని సాధించడం.. క్రికెట్‌లో అటు పురుషులు, ఇటు మహి ళలు ప్రపంచ కప్‌లను కైవసం చేసుకోవడం వంటి ఎన్నెన్నో అద్భుతాలు ఈ ఏడాది చోటు చేసుకున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో రక్షణ, మౌలిక సదుపాయాల రంగాల్లోనూ మన దేశం ప్రపంచ దేశాల్లో మేటిగా నిలిచింది. ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థభారత ఆర్థిక రథం పరుగులు పెడుతోంది. 2025లో భారత్ నామినల్ జీడీపీలో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. సుమారు 6.5 శాతం వృద్ధి రేటును సాధించింది. రికార్డు స్థాయిలో విదేశీ పెట్టుబడులు (ఎఫ్‌డీఐలు), యూపీఐ ద్వారా జరిగిన భారీ ఎత్తున డిజిటల్ ట్రాన్సాక్షన్లు భారత విజయానికి ప్రధాన కారణం.

### అంతరిక్షంలో అద్భుతం.. స్పాడెక్స్ ప్రయోగం



భారత అంత రిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో).. ఈ ఏడాది మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది ప్రారంభంలోనే జనవరి 16వ తేదీన అంతరిక్షంలో రెండు ఉపగ్ర హాలను ఒకదానికొకటి విజయవం తంగా జోడించే స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) ప్రయోగా న్ని చేపట్టింది. ఇక అంతరిక్షంలో భారత్ సొంతంగా స్పేస్ స్టేషన్‌ను నిర్మించుకోవడానికి ఇది అత్యంత కీలకమైన అడుగుగా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు.

### ఐఎస్ఎస్‌కు చేరిన తొలి ఇస్రో గగనయాత్రి



ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ (ఐఎస్ఎస్) చేరుకున్న తొలి ఇస్రో వ్యోమగామిగా చరిత్ర సృష్టించారు. ఆక్సియమ్-4 మిషన్‌లో భాగంగా శుభాన్షు శుక్లా.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు ఉండి.. పలు కీలక ప్రయోగాలు నిర్వహించి తిరిగి భూమిపైకి విజయవంతంగా చేరుకున్నారు.

### గ్లోబల్ ఏఐ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానం




ప్రపంచ దేశాల్లో కెల్లా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ శరవేగంగా దూసుకుపోతోంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ ఇండెక్స్ ప్రకారం.. అమెరికా, చైనా తర్వాత గ్లోబల్ ఏఐ ర్యాంకింగ్స్‌లో భారత్ 3వ స్థానానికి చేరుకుంది. దేశీయంగా సెమీకండక్టర్ తయారీ, ఏఐ స్టార్టప్‌ల వెల్లువ ఈ వృద్ధికి నిదర్శనంగా నిలిచింది.

### నావికా దళంలో మూడు మహా నౌకల చేరిక



భారత నౌకాదళ శక్తిని పెంచుతూ ఈ ఏడాది జనవరిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. అత్యాధునిక స్టీల్త్ ఫ్రిగేట్ అయిన ఐఎన్ఎస్ నీలగిరి ( .. శక్తివంతమైన స్టీల్త్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ .. స్కోర్పిన్ క్లాస్ జలాంతర్గామి అయిన ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ లు ఇండియన్ నేవీకి అప్పగించారు.

### ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా



భారత్దుబాయ్‌లో జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌లో రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా క్రికెట్ జట్టు.. న్యూజిలాండ్‌ను ఓడించి ట్రోఫీని దక్కించుకుంది. ఇది భారత్‌కు లభించిన 3వ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కావడం విశేషం.



### మహిళా క్రికెట్ ప్రపంచ కప్ కైవసం

మహిళల క్రీడల్లో 2025 గోల్డెన్ ఇయర్ అని చెప్పొచ్చు. నవీ ముంబైలో జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి భారత మహిళల జట్టు తొలిసారిగా టైటిల్‌ను ముద్దాడింది. షెఫాలీ వర్మ, దీప్తి శర్మ అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌లో భారత్ చరిత్ర సృష్టించింది.

### రైల్వేలలో 100 శాతం విద్యుదీకరణ



పర్యావరణహిత రవాణా దిశగా భారత్ ఈ ఏడాది భారీ విజయాన్ని నమోదు చేసింది. 2025 మార్చి నాటికి దేశంలోని 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో బ్రాడ్ గేజ్ నెట్‌వర్క్ 100 శాతం విద్యుదీకరణ పూర్తి చేసుకుంది. దీనివల్ల దేశంలో కర్బన ఉద్గారాలను భారీగా తగ్గించవచ్చు.

### నేషనల్ బయోఫౌండ్రీ నెట్‌వర్క్ ప్రారంభం




బయోటెక్నాలజీ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా దేశంలోనే తొలి నేషనల్ బయోఫౌండ్రీ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ఇది వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయంతోపాటు.. కొత్త రకపు ఔషధాల తయారీకి ఉపయోగపడనుంది.

### నీరజ్ చోప్రా 90 మీటర్ల రికార్డు



భారత అథ్లెటిక్స్ దిగ్గజం నీరజ్ చోప్రా.. తన చిరకాల వాంఛను ఈ ఏడాదిలోనే నెరవేర్చుకున్నారు. దోహా డైమండ్ లీగ్‌లో ఈటెను 90.23 మీటర్ల దూరం విసిరి.. 90 మీటర్ల మార్కును దాటిన తొలి భారతీయుడిగా సరికొత్త నేషనల్ రికార్డును నెలకొల్పారు.

2025లో ప్రపంచ వేదికపై గర్జించిన భారత్.. రక్షణ రంగంలో కీలక పురోగతిభారతదేశ చరిత్రలో జాతీయ భద్రతా సిద్ధాంతాన్ని నిశ్చయాత్మకంగా పునర్నిర్వచించిన సంవత్సరంగా 2025 గుర్తుండిపోతుంది. ఎందుకంటే దేశ సమగ్రతను కాపాడే విషయంలో, భారత పౌరులపై జరిగే దాడుల విషయంలో సంయమనంతో మాత్రమే కాకుండా, కచ్చితమైన, నిర్ణయాత్మక చర్యలతో సమాధా నం ఇస్తుందని ప్రధాని మోదీ నాయకత్వం నిరూపించింది. ఇందుకు 2025లో భారత్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. 2025లో భారత్ సాధించిన ఈ విజయాలు వికసిత భారత్ 2047 లక్ష్యానికి బలమైన పునాదిని వేశాయి. ప్రపంచ వేదికపై భారత్ ఒక తిరుగులేని శక్తిగా ఎదుగుతోంది.

బి.వి.రమణ – 9440740015




# భారత్ ఎట్ 2025

2025లో ప్రపంచ వేదికపై గర్జించిన భారత్.. రక్షణ రంగంలో కీలక పురోగతి దేశంలోని పౌరుల భద్రత విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు ఆయన ఐదు సూత్రలను పాటించారు. అవి భారతదేశంపై ఏదైనా ఉగ్రదాడి జరిగితే దానికి నిర్ణయాత్మకమైన, దృఢమైన సమాధానం ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. పాకిస్తాన్ అణు బెదిరింపులు భారతదేశాన్ని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేయకుండా ఆపలేవని స్పష్టం చేశారు. ఉగ్రవాదులను ఆశ్రయించే ప్రభుత్వాలు లేదా స్పాన్సర్లు వారితో సమానంగా బాధ్యులుగా పరిగణించబడతారన్నారు. పాకిస్తాన్‌తో ఏదైనా సంప్రదింపులు జరిగితే, అవి ఉగ్రవాదం లేదా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (%ూశీఖ%) పై మాత్రమే దృష్టి సారిస్తాయన్నారు.



**ఆపరేషన్ సిందూర్ :** ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడంలో కీలక సైనిక చర్య అని చెప్పవచ్చు. మే 7, 2025న భారత్ ఆర్మీ చేపట్టి ఈ ఆపరేషన్ శత్రుదేశమైన పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసింది. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఈ ఆపరేషన్ భారతదేశ పౌరుల భద్రతకు భంగం కలిగితే ఎలాంటి ప్రతి చర్య ఉంటుందో స్పష్టంగా తెలియజేసింది. గడిచిన 50 ఏళ్లలో పాకిస్తాన్ భూభాగంలో భారతదేశం చేసిన అత్యంత కీలకమైన సైనిక చర్యగా ఆపరేషన్ సిందూర్ నిలిచింది. ఇది భారత సైన్యం ఇప్పటివరకు చేసిన అతిపెద్ద దాడి. ఈ ఆపరేషన్‌తో భారత్ తొలిసారిగా అణ్వాయుధాలతో శత్రుదేశంలోని అనేక స్థావరాలపై కచ్చితమైన దాడులను చేయగలిగింది. 1971 తర్వాత మొదటిసారిగా, భారతదేశం పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ మధ్యలోకి వెళ్లి మరి దాడి చేసి దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చింది.
ఇక్కడ ప్రపంచ పరిశీలకులను దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం ఏమిటంటే, ఈ ఆపరేషన్ దాదాపు పూర్తిగా మేడ్-ఇన్-ఇండియా సాంకేతికతతో అమలు చేసింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారత వైమానిక దళం వాడిన బ్రహ్మోస్ సూపర్సోనిక్ క్రూయిజ్ క్షిపణి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది, అలాగే భారత్‌కు చెందిన 4.5-తరం రాఫెల్ జెట్‌లు, సాటిలేని ఖచ్చితత్వంతో దాడులు చేశాయి.

**భారతదేశపు నూతన రక్షణ సిద్ధాంతం :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ రక్షణ రంగ పరివర్తన 2025లో ఒక కొత్త శిఖరాన్ని చేరుకుంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా రక్షణ ఉత్పత్తి, 2014లో ?40,000 కోట్ల నుండి ప్రస్తుతం ?1.54 లక్షల కోట్లకు పెరిగింది, ఇది ఒక విశ్వసనీయ ప్రపంచ రక్షణ ఉత్పాదక కేంద్రంగా భారతదేశం ఆవిర్భవించడాన్ని తెలియజేస్తుంది. 2013-14లో రక్షణ రంగం బడ్జెట్ ?2.53 లక్షల కోట్ల ఉండగా 2025-26లో ?6.81 లక్షల కోట్లకు పెరిగింది, ఇది ఆధునీకరణ, సంసిద్ధత, మౌలిక సదుపాయాలలో నిరంతర పెట్టుబడిని ప్రతిబింబిస్తుంది. దీంతో ప్రస్తుతం భారత్ తన రక్షణ పరికరాల ఉత్పత్తులను అమెరికా, ఫ్రాన్స్, అర్మేనియా సహా అనేక దేశాలకు ఎగుమతి చేస్తోంది.




**రికార్డు స్థాయిలో రక్షణ సముపార్జన :** 2025 భారతదేశ రక్షణ ఆధునీకరణలో అపూర్వమైన త్వరణాన్ని గుర్తించింది. ఈ సంవత్సరంలో రూ. 4.30 లక్షల కోట్ల విలువైన సముపార్జన ప్రతిపాదనలను భారత్ ఆమోదించింది. ఈ నిర్ణయాలు వివిధ దళాల్లో యుద్ధం సంసిద్ధతను వేగంగా పెంచడంపై ప్రభుత్వం స్పష్టమైన దృష్టిని ప్రతిబింబిస్తాయి. ఇందులో భాగంగా మార్చి 2025లో, రక్షణ సముపార్జన మండలి రూ. 54,000 కోట్లకు పైగా విలువైన మూలధన సముపార్జన ప్రతిపాదనలను ఆమోదించింది, వీటిలో %%-90 ట్యాంకులు, శక్తివంతమైన 1,350 %న్రూ% ఇంజిన్లు, దేశీయంగా అభివృద్ధి చేయబడిన వరుణాస్త్ర టార్పెడోలు, అధునాతన ఎయిర్‌బోర్న్ ఎర్లీ వార్నింగ్ %d% కంట్రోల్ సిస్టమ్‌లు ఉన్నాయి. అదే నెలలో భారతదేశం తన అతిపెద్ద హెలికాప్టర్ల సేకరణను ఆమోదించడంతో చారిత్రాత్మక మైలురాయిని చూసింది, %నూూ% నుండి 156 లైట్ కంబాట్ హెలికాప్టర్ల కోసం ప్రభుత్వం రూ. 62,000 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇక జూలై 2025లో, డిఏసీ ఆర్మర్డ్ రికవరీ వెహికల్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్‌తో సహా సుమారు రూ.1.05 లక్షల కోట్ల విలువైన 10 మూలధన సముపార్జన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. భారత నావికాదళం కోసం 26 డస్సాల్ట్ రాఫెల్-ఎం ఫైటర్ జెట్‌లను కొనుగోలు చేయడానికి భారతదేశం 2025 ఏప్రిల్‌లో ఫ్రాన్స్‌తో రూ. 63,000 కోట్ల భారీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది.
ఆ తర్వాత ఆగస్టు 2025లో, సాయుధ దళాల కార్యాచరణ సామర్థ్యాలను పెంచడానికి డిఏసి రూ. 67,000 కోట్ల విలువైన ప్రతిపాదనలను ఆమోదించింది. ఈ నిరంతర ప్రయత్నం అక్టోబర్ 2025లో దాదాపు రూ. 79,000 కోట్ల విలువైన అదనపు సేకరణ ఆమోదాలతో ముగిసింది, ఇది సామర్థ్య పెంపుదల, స్వావలంబన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న భారత సాయుధ దళాలకు ప్రభుత్వ దీర్ఘకాలిక నిబద్ధతను బలోపేతం చేసింది.

**స్వదేశీ ఆయుధాల తయారీ :** భారత్ మొట్టమొదటి పూర్తి 100% స్వదేశీ %ూఖ%-203 అసాల్ట్ రైఫిల్‌ను డిసెంబర్ 2025 నాటికి భారత సైన్యానికి అందజేయనుంది. ఈ రైఫిళ్లను అమేథీలో ఉత్పత్తి చేశారు. దానితో పాటు జనవరి 2025లో, మొదటిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. అత్యాధునిక స్టీల్త్ ఫ్రిగేట్ అయిన ఐఎన్ఎస్ నీలగిరి, శక్తివంతమైన స్టీల్త్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్, స్కోర్పిన్ క్లాస్ జలాంతర్గామి అయిన ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ లు ఇండియన్ నేవీకి అప్పగించారు. మూడు ప్రతిష్ఠాత్మక భారతీయ షిప్‌యార్డ్‌ల నుండి రెండు ప్రధాన ఉపరితల యుద్ధ నౌకలను ఒకే సమయంలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. సెప్టెంబర్ 2025లో భారతదేశం, రైలు ఆధారిత లాంచర్ నుండి 2,000 కిలోమీటర్ల పరిధి గల అణ్వాయుధ సామర్థ్యం ఉన్న అగ్ని ప్రైమ్‌ను పరీక్షించింది. ఈ పరీక్షతో, రైలు వ్యాగన్ ఆధారిత ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులను (%×జదీవీ%లు) ప్రయోగించగల సామర్థ్యం ఉన్న రష్యా, అమెరికా, చైనా వంటి దేశాల సరసన భారతదేశం చేరింది. ఇదిలా ఉండగా సెప్టెంబర్ 2025లో, %దీూఖీ% టేకన్‌పూర్‌లో భారతదేశపు మొట్టమొదటి డ్రోన్ యుద్ధ పాఠశాలను ప్రారంభించింది. ఇటీవల డిసెంబర్ 2025లో, డిఆర్‌డి ఓ టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ పథకం కింద అభివృద్ధి చేసిన ఏడు అధునాతన సాంకేతికతలను సైన్యం, నావికాదళం, వైమానిక దళానికి అప్పగించింది.

**రక్షణ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ సంస్కరణలు**

నవంబర్ 2025 నుండి అమల్లోకి వచ్చే రక్షణ సేకరణ మాన్యువ :" 2025 పరిశ్రమకు అనుకూలమైన సంస్కరణలను భారత్ ప్రవేశపెట్టింది. ఉత్తరప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ (, తమిళనాడు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ అనే రెండు కారిడార్లు కలిసి రూ. 9,145 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాయి. అక్టోబర్ 2025 నాటికి, 289 అవగాహన ఒప్పందాలు ) కుదిరాయి, ఇవి రూ. 66,423 కోట్ల విలువైన సంభావ్య అవకాశాలకు మార్గం సుగమం చేశాయి.

# హిట్మ్యాన్‌షో జైపూర్‌లో






బుధవారం జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో సిక్కింతో జరిగిన ముంబై విజయ్ హజారే ట్రోఫీ 2025-26 మ్యాచ్లో భారత బ్యాటర్ రోహిత్ శర్మ తన అత్యుత్తమ ఫామ్లో కనిపించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ 94 బంతుల్లో 155 పరుగుల వినోదాత్మక ఇన్నింగ్స్ ఆడటంతో వేలాది మంది అభిమానులు కనువిందు చేశారు. అతని ఇన్నింగ్స్లో 18 ఫోర్లు, తొమ్మిది సిక్సర్లు ఉన్నాయి. ముంబై 237 పరుగుల లక్ష్యాన్ని చాలా సులభంగా ఛేదించడంతో, 'హిట్మ్యాన్' నుండి ఈ ఇన్నింగ్స్ ఛేజింగ్ సమయంలో వచ్చింది. వారు ఎనిమిది వికెట్లు చేతిలో ఉండగానే, ఇంకా 117 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ గెలిచారు. మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్ ప్రారంభమైన అరగంట తర్వాత, అభిమానులు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెలెక్టర్ ఆర్పి సింగ్ను గుర్తించి గౌతమ్ గంభీర్ను లక్ష్యంగా చేసుకున్నారు."గంభీర్ ఎక్కడ ఉన్నాడు, చూస్తున్నావు కదా?" అని అభిమానులు నినాదాలు చేశారని పీటీఐ నివేదించింది. డిసెంబర్ నెలలోని ఆహ్లాదకరమైన మధ్యాహ్నం వేళ రోహిత్ శర్మ తనదైన శైలిలో ఆడుతున్నాడు. అతను స్వివెల్ పుల్ షాట్ ఆడాడు, అలవోకగా బంతిని మైదానం అవతలకి సిక్సర్గా పంపాడు, మరియు సిక్కిం పేసర్లను స్వీప్ షాట్లతో దండించాడు. పింక్ సిటీలోని 'హిట్మ్యాన్' అభిమానులకు క్రిస్మస్ పండుగ ముందు రోజు ఉత్తమ బహుమతి లభించింది. వారపు రోజున, నగరం నుండి సుమారు 20,000 మందికి పైగా ప్రజలు ఆ దిగ్గజాన్ని ప్రత్యక్షంగా చూడటమే ఉత్తమమైన పని అని నిర్ణయించుకున్నారు - అది కూడా ఉచితంగా. అతని 37వ లిస్ట్ ఎ సెంచరీ కేవలం నాణ్యతకు మాత్రమే పరిమితం కాలేదు. అది వినోదానికి కూడా పెద్ద పీట వేసింది. అది ఒక సంగీత కచేరీని పోలి ఉంది, అక్కడ అభిమానులు తమ అభిమాన గాయకుడు వరుసగా హిట్ పాటలు పాడటాన్ని చూడటానికి వచ్చారు. ఇది బీసీసీఐ ఆదేశాల గురించో, జాతీయ సెలెక్టర్లకు ఏదైనా నిరూపించడం గురించో, లేదా "స్టార్ కల్చర్ను నిర్మూలించాలనుకునే" ప్రధాన కోచ్ గురించో కాదు. ఆ రోజు అంతా ఒక హీరో మరియు అతని అభిమానుల గురించే. వారు స్టేడియం నుండి బయలుదేరే సమయానికి, మాజీ భారత కెప్టెన్ కొట్టిన 18 ఫోర్లు మరియు తొమ్మిది సిక్సర్లు వారి ఆకలిని పూర్తిగా తీర్చాయి. ఉదయం 9 గంటలకల్లా అన్ని దారులు సవాయ్ మాన్సింగ్ స్టేడియం వైపు దారితీశాయి. పనిదినం ఉదయం ఒక స్టేడియంలో 80 శాతం నిండి ఉంటే, భారత క్రికెట్కు తారలు ఎందుకు అంత అంతర్భాగమో మీరు అర్థం చేసుకోవచ్చు. ప్రజలు పనులకు సెలవు పెట్టారు, విద్యార్థులు కాలేజీకి డుమ్మా కొట్టారు, మరియు తమ భవనం బాల్కనీల నుండి ఉత్తమ వీక్షణ ఉన్న రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఉద్యోగులు కూడా వెనుకబడి ఉండటానికి ఇష్టపడలేదు. అభిమానులు ఆ స్టార్ ఆటగాడిని చూడగానే, ఇప్పుడు సుపరిచితమైన "ముంబై చా రాజా రోహిత్ శర్మ" (ముంబై రాజు రోహిత్ శర్మ) అనే నినాదాలు స్టాండ్స్ అంతటా ప్రతిధ్వనించాయి. ముంబై జట్టు ఫీల్డింగ్ చేస్తోందని ప్రేక్షకులకు తెలిసిన తర్వాత, సిక్కిం జట్టు తమ హీరో బ్యాటింగ్ చేయడాన్ని మనసారా చూసేందుకు వీలుగా తగినంత బ్యాటింగ్ పరాక్రమాన్ని ప్రదర్శించాలని పెదవులపై ప్రార్థనలతో కొన్ని వేల మంది అక్కడి నుండి వెళ్లిపోయారు. ఆశిష్ థాపా 79 పరుగులు చేయడంతో, సిక్కిం కేటాయించిన 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 236 పరుగులు మాత్రమే చేయగలిగింది. రోహిత్ మెరుపు ఇన్నింగ్స్ ముంబైకి సులభమైన విజయాన్ని అందించడంతో, లక్ష్య ఛేదన కేవలం లాంఛనప్రాయంగా మారింది.

# జైశ్వాల్‌ను ఎందుకు పక్కన పెట్టారు?



టీ20 వరల్డ్కప్-2026కు ఎంపిక చేసిన భారత జట్టులో వైస్ కెప్టెన్ శుభ్మన్ గిల్కు చోటు దక్కకపోవడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. బీసీసీఐ సెలక్షన్ కమిటీ అనుహ్యంగా గిల్ స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ను జట్టులోకి తీసుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లో అద్భుతమైన ప్రదర్శన కనబరచడంతో కిషన్ రెండేళ్ల తర్వాత జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే సడన్గా కిషన్ను వరల్డ్కప్ జట్టులోకి తీసుకోవడాన్ని చాలా మంది మాజీలు తప్పుబడుతున్నారు. ఈ జాబితాలోకి బీసీసీఐ మాజీ చీఫ్ సెలక్టర్ దిలీప్ వెంగ్సర్కార్ చేరాడు. గిల్ స్థానంలో ఓపెనర్ యశస్వి జైశ్వాల్ను ఎంపిక చేసి ఉండాల్సిందని వెంగ్సర్కార్ అభిప్రాయపడ్డారు. కాగా సీనియర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిల రిటైర్మెంట్ తర్వాత టీ20ల్లో జైశ్వాల్కు ఓపెనర్గా చోటు దక్కుతుందని అంతా భావించారు. కానీ అతడిని పూర్తిగా జట్టు నుంచే తప్పించారు. గౌతమ్ గంభీర్ హెడ్కోచ్గా బాధ్యతలు చేపట్టాక టీ20ల్లో భారత జట్టు ఓపెనింగ్ జోడీ సంజూ శాంసన్-అభిషేక్ శర్మలకు అవకాశం దక్కింది. ఆ తర్వాత గిల్ తిరిగి జట్టులోకి రావడంతో శాంసన్ బెంచ్కే పరిమితమవ్వాల్సి వచ్చింది. అయితే తన పునరాగమనంలో గిల్ విఫలం కావడంతో సెలక్టర్లు వేటు వేశారు. మళ్లీ అభిషేక్-సంజూనే భారత ఇన్నింగ్స్ను ప్రారంభిస్తున్నారు. అయితే జైశ్వాల్కు కూడా ఓపెనర్గా మంచి రికార్డు ఉంది. ఐపీఎల్తో పాటు టెస్టు క్రికెట్లో కూడా ఓపెనర్గా తన మార్క్ చూపించాడు."టీ20 ప్రపంచకప్ టోర్నీకి సెలక్టర్లు అత్యుత్తమ జట్టును ఎంపిక చేశారు. కానీ ఈ జట్టులో యశస్వి జైశ్వాల్ లేకపోవడం తీవ్ర నిరాశపరిచింది. అతడు అన్ని ఫార్మాట్లలోనూ అద్భుతంగా రాణిస్తున్నాడు. అయినప్పటికి అతడిని జట్టులోకి తీసుకోకపోవడం చాలా దురదృష్టకరం. జైశూ టీ20 జట్టులోకి తిరిగి రావాలంటే ఇంకా ఏమి చేయాలో నాకు అర్థం కావట్లేదు. ఆటగాళ్ల ప్రస్తుత ఫామ్, ఫిట్నెస్ను దృష్టిలో పెట్టుకుని వరల్డ్కప్ టోర్నీకి సెలక్టర్లు ఎంపిక చేశారు. గిల్ ఫామ్లో లేనందున పక్కన పెట్టడం సరైన నిర్ణయమే. ఈ విషయంలో నేను సెలక్షన్ కమిటీ నిర్ణయంతో ఏకీభవిస్తున్నాను. కానీ గిల్ స్థానంలో జైశ్వాల్కు అవకాశమిచ్చి ఉంటే బాగుండేది. అతడికి ఓపెనర్గా అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది. మెరుపు ఆరంభాలను అందించే సత్తా అతడికి ఉంది అని వెంగ్సర్కార్ పిటిఐతో పేర్కొన్నాడు. కాగా జైశ్వాల్ గత కొంత కాలంగా టెస్టు జట్టులో మాత్రం రెగ్యూలర్గా సభ్యునిగా కొనసాగుతున్నాడు. ఇటీవల సౌతాఫ్రికాతో వన్డే సిరీస్లో తన దక్కిన అవకాశాన్ని జైశ్వాల్ రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. గిల్ గైర్హాజరీలో జట్టులోకి వచ్చిన జైశూ అద్భుత సెంచరీతో అదరగొట్టాడు.

# ఆఫ్రికన్ నాలుగేళ్ల విరామం




ఆఫ్రికన్ ఫుట్బాల్ ఉన్నతాధికారులు ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ను ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే పోటీ నుండి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే టోర్నమెంట్గా మార్చాలనే నిర్ణయంపై ఖండవ్యాప్తంగా మిశ్రమ స్పందన వ్యక్తమైంది. కొందరు దీనిని యూరోపియన్ క్లబ్లు మరియు ఫిఫా నుండి వచ్చిన ఒత్తిడికి లొంగిపోవడంగా చూస్తున్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆఫ్రికన్ ఫుట్బాల్ (సిఎఎఫ్) అధ్యక్షుడు పాట్రిస్ మోట్సెపే, ప్రస్తుతం మొరాకోలో జరుగుతున్న 2025 ఎడిషన్కు ముందు రోజు రబాత్లో ఫిఫా ఉన్నతాధికారులతో జరిగిన సమావేశం తర్వాత ఈ చారిత్రాత్మక ప్రకటన చేశారు. తదుపరి కప్ ఆఫ్ నేషన్స్ 2027లో కెన్యా, ఉగాండా మరియు టాంజానియాలలో జరగనుంది, ఆ తర్వాత 2028లో మరో టోర్నమెంట్ జరుగుతుందని, ఆ తర్వాత ఆఫ్కాన్ ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడుతుందని మోట్సెపే చెప్పారు. 1957లో మొదటి ఎడిషన్ నుండి క్రమం తప్పకుండా రెండేళ్ల విరామంతో జరుగుతున్న ఈ పోటీకి ఇది ఒక విప్లవాత్మక మార్పు, మరియు కప్ ఆఫ్ నేషన్స్ ద్వారా వచ్చే ఆదాయం జాతీయ ఫెడరేషన్ల ఆర్థిక వ్యవస్థకు చాలా కీలకం. ఈ నేపథ్యంలో, యుఇఎఫ్ఏ నేషన్స్ లీగ్ నమూనాలో కొత్త ఆఫ్రికన్ నేషన్స్ లీగ్ను ఏర్పాటు చేయడం అనేది ఆదాయాన్ని పెంచుకోవడానికి ఒక మార్గంగా పరిగణించబడుతోంది. ఇది 2029 నుండి ఏటా జరగనుంది. మోట్సెపే ప్రకటన (సిఎఎఫ్ లోనే వివాదానికి దారితీసింది. ఆఫ్రికన్ ఫుట్బాల్ పాలకమండలిలోని చాలా మంది ఈ మార్పు యూరోపియన్ క్లబ్లు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న దానిని వారికి అందిస్తుందని నమ్ముతున్నారు దీనిని గతంలో కామెరూన్కు చెందిన మాజీ సిఎఎఫ్ అధ్యక్షులు ఇస్సా హయాతూ మరియు మడగాస్కర్కు చెందిన అహ్మద్ అహ్మద్ వ్యతిరేకించారు. సిఎఎఫ్ పోటీల విభాగంలోని ఒక మూలం ఏఎఫ్పీ వార్తా సంస్థతో మాట్లాడుతూ, తాము ఈ నిర్ణయంతో ఆశ్చర్యానికి గురయ్యామని తెలిపింది."వరుస సంవత్సరాల్లో ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్ యొక్క రెండు ఎడిషన్లను నిర్వహించడం చాలా కష్టం, ప్రత్యేకించి 2027 టోర్నమెంట్ (ఉత్తర అర్ధగోళ) వేసవిలో జరగనుంది," అని ఆ మూలం చెప్పింది. 2028 కోసం క్వాలిఫైయర్లను నిర్వహించడానికి చాలా తక్కువ సమయం ఉంటుంది, మరియు ఆ టోర్నమెంట్ కోసం క్యాలెండర్లో సరైన సమయాన్ని కనుగొనడం కష్టంగా ఉంటుంది ఆ సంవత్సరం జూన్ మరియు జూలైలో యూరో 2028 అందరి దృష్టిని ఆకర్షిస్తుంది మరియు దాని వెంటనే లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ జరుగుతాయి. - 'ఆఫ్రికాను గౌరవించాలి' 2012 మరియు 2013లో కప్ ఆఫ్ నేషన్స్ వరుస సంవత్సరాల్లో నిర్వహించబడిందని ఆ వర్గాలు అంగీకరించాయి, కానీ ఇలా పేర్కొన్నాయి: "అప్పట్లో, టోర్నమెంట్లో 24 కాకుండా కేవలం 16 జట్లు మాత్రమే ఉండేవి, మరియు క్వాలిఫైయర్లు గ్రూప్ దశల ఆధారంగా కాకుండా ముఖాముఖి మ్యాచ్ల ఆధారంగా జరిగేవి, ఇప్పుడు దానిని పునరావృతం చేయడం కష్టం."చాలా మంది ఆఫ్రికన్ తారలు ఆడే యూరప్ నుండి వచ్చిన ఒత్తిడి కారణంగానే ఈ నిర్ణయం పాక్షికంగా తీసుకున్నారని దక్షిణాఫ్రికాకు చెందిన మోట్సెపే అంగీకరించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తమ సీజన్ మధ్యలో ఆఫ్రికన్ ఆటగాళ్లను కప్ ఆఫ్ నేషన్స్లో పాల్గొనడానికి విడుదల చేయాల్సి రావడంపై ప్రధాన యూరోపియన్ క్లబ్లు చాలా కాలంగా ఫిర్యాదు చేస్తున్నాయి."తేదీలు ద్వితీయమైనవి మరియు అవి ఆఫ్రికన్ ఫుట్బాల్ స్థాయిని గానీ లేదా అనేక ప్రతిభావంతులైన ఆటగాళ్లను అందించడం ద్వారా యూరప్కు దాని సహకారాన్ని గానీ మార్చవు," అని ట్యునీషియా కోచ్ సామి ట్రాబెల్సి బదులిచ్చారు. ఇదిలా ఉండగా, మాలికి చెందిన బెల్జియన్ కోచ్ టామ్ సెయింట్ఫియెట్ ఈ నిర్ణయం "అసాధారణమైనది" అని పేర్కొంటూ, "ఆఫ్రికాను గౌరవించాలి" అని అన్నారు. మరింత ఆకర్షణీయంగా ఉంటుందా ప్రస్తుతం జరుగుతున్న ఆఫ్కాన్లో ఉగాండాకు కోచ్గా ఉన్న మరో సీనియర్ బెల్జియన్ కోచ్ పాల్ పుట్, పోటీలను విస్తరించాలనే అభిరుచి కారణంగా ఆఫ్రికన్ ఫుట్బాల్ అన్ని వైపుల నుండి ఒత్తిడికి గురవుతోందని ఎత్తి చూపారు."నిజాయితీగా చెప్పాలంటే, సిఎఎఫ్ నిర్ణయం నాకు అర్థం కావడం లేదు, మరియు దురదృష్టవశాత్తు మేము సంతోషంగా లేము. ఇది నా ప్రాథమిక భావన. బహుశా సమస్య ప్రపంచ కప్ మరియు క్లబ్ ప్రపంచ కప్తో ముడిపడి ఉంది," అని ఆయన అన్నారు. ఆయన జట్టు వంటి చిన్న జట్లకు ఇప్పుడు ఖండాంతర స్థాయిలో తమను తాము నిరూపించుకోవడానికి తక్కువ అవకాశాలు లభిస్తాయి, అయితే మొరాకో కోచ్ వాలిద్ రెగ్రగుయ్ సానుకూల మరియు ప్రతికూల అంశాలను చూస్తున్నారు."ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి దీనిని నిర్వహించడం చాలా జట్లకు అభివృద్ధి చెందడానికి మరియు పురోగతి సాధించడానికి సహాయపడింది, మరియు ఇప్పుడు దానిని గెలవడం మరింత కష్టతరం కాబోతోంది," అని ఆయన అన్నారు."ఫుట్బాల్ మారుతోంది. నేను ఈ మార్పులతో పూర్తిగా ఏకీభవించనప్పటికీ, మనం వాటికి అనుగుణంగా మారాలి."ఈ పోటీ యూరోలంత బలంగా ఉందని నేను భావిస్తున్నాను. రాబోయే 15 నుండి 20 సంవత్సరాలలో ఈ పోటీని మరింత ఎక్కువ మంది అనుసరిస్తారు మరియు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఆఫ్కాన్ను ఎవరూ మిస్ అవ్వాలనుకోని ఒక ఈవెంట్గా మారుతుంది.""'ఇది పోటీని మరింత ఆకర్షణీయంగా మారుస్తుందని నేను భావిస్తున్నాను," అని ప్రస్తుతం తన ఆరవ ఆఫ్కాన్లో ఆడుతున్న అల్జీరియా కెప్టెన్ రియాద్ మహ్రెజ్ నొక్కి చెప్పారు."ఇన్ని టోర్నమెంట్లలో ఆడిన ఆటగాళ్లు అంత ఎక్కువ మంది ఉండరు."

# ప్రేమకు అంతరాలే లేవు



'ఇచ్చంత్రాల ఈ ప్రేమ ఏ అంతరాలు ఎంచదమ్మా.. మనసొక్కటై జన్మస్థానమంటూ.. కొత్త కథలాగా మొదలైతదమ్మా".. ఇటీవలి కాలంలో ప్రేమికులను బాగా ఆకట్టుకున్న ఈ సినిమా పాటలోని పంక్తులు అమెరికా టెన్నిస్ దిగ్గజం వీనస్ విలియమ్స్- ఇటలీ నటుడు ఆండ్రియా ప్రెటీకి సరిగ్గా సరిపోతాయి. వేర్వేరు దేశాలకు చెందిన వీనస్- ఆండ్రియా రంగాలూ, పైకి కనిపించే సోకాల్డ్ 'రంగు'లూ భిన్నమైనవే. సంపాదనలోనూ భూమ్యాకాశాల మధ్య ఉన్నంత తేడా. వయసులోనూ ఎనిమిదేళ్ల వ్యత్యాసం. అయితేనేం వారి హృదయాంతరాల్లో ఉన్న స్వచ్ఛమైన ప్రేమకు ఈ అంతరాలు అడ్డంకి కాలేదు. ఏడాదిన్నర కాలంలో ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న ఈ జోడీ.. ఈ ఏడాది జనవరిలో నిశ్చితార్థం చేసుకుంది. ఇటలీలో ఈ సెప్టెంబరులోనే వీనస్- ఆండ్రియా పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. అయితే, ఇటలీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. వీనస్ విదేశీయురాలు కాబట్టి ఈ వివాహం అధికార ముద్ర పొందేందుకు ఎనిమిది నెలల సమయం పట్టింది. అందుకే తాజాగా తన స్వస్థలం ఫ్లోరిడాలోని బీచ్లో వీనస్ మరోసారి తన భర్తతో పెళ్లినాటి ప్రమాణాలు చేసింది.

**ఇంతకీ ఈ ఆండ్రియా ప్రెటీ ఎవరు?**

డానిష్ సంతతికి చెందిన ఆండ్రియా ఇటలీలో పెరిగాడు. మోడల్గా కెరీర్ ఆరంభించి.. నటుడిగా, నిర్మాతగా కొనసాగుతన్నాడు. సినిమాలు, టీవీ షోలు, రియాల్టీ షోలతో బోలెడంత పాపులారిటీ సంపాదించిన ఆండ్రియా.. విలక్షణ రీతిలో కెరీర్ను కొనసాగిస్తున్నాడు. చక్కటి అందగాడు మాత్రమే కాదు.. నిరాడంబరంగా జీవించేందుకే ఆండ్రియా ఇష్టపడతాడని అతడి సన్నిహితులు చెబుతుంటారు. వీనస్తో డేటింగ్ మొదలుపెట్టిన కొద్దికాలంలోనే ఆమె కుటుంబంతో చక్కగా కలిసిపోయాడు ఆండ్రియా. ప్రేమకథ అలా మొదలైంది కెరీర్కు ప్రాధాన్యం ఇచ్చే వీనస్ విలియమ్స్ నాలుగు పదుల వయసు దాటినా పెళ్లి మాట ఎత్తలేదు. స్వాతంత్ర్యంగా జీవించేందుకు ఇష్టపడే వీనస్... గతేడాది వరకూ సింగిలే. అయితే, 2024లో మిలాన్లో జరిగిన ఫ్యాషన్ వీక్.. ఆమె జీవితంలోని నవ వసంతానికి నాంది పలికింది. అక్కడే తన కంటే ఎనిమిదేళ్లు చిన్నవాడైన 37 ఏళ్ల ఆండ్రియా ప్రెటీ తొలి చూపులోనే వీనస్ దృష్టిని ఆకర్షించాడు. అతడిది కూడా ఇంచుమించు ఇదే పరిస్థితి. మాటలు కలిశాయి. మనసులు ఒక్కటయ్యాయి. స్నేహం ప్రేమగా మారి పరిణయానికి దారి తీసింది.

**ఎవరి నెట్వర్త్ ఎంత?**

మహిళల సింగిల్స్లో ఏడుసార్లు గ్రాండ్స్లామ్ టైటిల్స్ గెలుచుకున్న వీనస్ విలియమ్స్.. డబుల్స్, మిక్స్ డబుల్స్లో కలిపి మరో పదహారు గ్రాండ్స్లామ్ టైటిల్స్ తన ఖాతాలో వేసుకుంది. ఇటీవల వాషింగ్టన్ డీసీ ఓపెన్లో గెలిచిన 45 ఏళ్ల వీనస్.. ఈ టైటిల్ గెలుచుకున్న రెండో అతిపెద్ద వయస్కురాలిగా చరిత్రకెక్కింది. చిన్ననాటి నుంచే ఆటపై మక్కువ పెంచుకుని దిగ్గజంగా ఎదిగిన వీనస్ విలియమ్స్.. ఇటు టెన్నిస్ టైటిళ్ల ద్వారా వచ్చే ప్రైజ్మనీ.. అటు ఎండార్స్మెంట్ల ద్వారా భారీ మొత్తమే కూడబెట్టింది. అంతేకాదు ఇంటీరియర్ రంగంలో అడుగుపెట్టిన వీనస్కు ఇతర వ్యాపారాలు కూడా ఉన్నాయి. వంద రెట్లు ఎక్కువ ఇలా రెండు చేతులా సంపాదిస్తున్న వీనస్ విలియమ్స్ నికర ఆస్తుల విలువ తొంభై ఐదు మిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కరెన్సీలో దాదాపు 851 కోట్ల రూపాయలకు పైమాటే. మరోవైపు.. వీనస్ భర్త ఆండ్రియా ప్రెటీ.. మోడలింగ్, నటన, సినిమా ప్రొడక్షన్ ద్వారా సుమారుగా 1- 2 మిలియన్ డాలర్లు సంపాదించినట్లు అంచనా (భారత కరెన్సీలో దాదాపు రూ. 8- 17 కోట్లు). దీనర్థం భర్త కంటే వీనస్ ఆస్తుల విలువ రమారమి వంద రెట్లు ఎక్కువ. అందుకే మరి అనేది.. ఇచ్చంత్రాల ఈ ప్రేమ ఏ అంతరాలు ఎంచదమ్మా.. మనసొక్కటై జన్మస్థానమంటూ.. కొత్త కథలాగా మొదలైతదమ్మా.

# ఎఫ్1కి 2026 మహా మార్పు

తన ప్లాటినం జూబ్లీ (75వ వార్షికోత్సవం) జరుపుకున్న ఒక క్రీడకు, వచ్చే ఏడాది - 2026లో దాని చరిత్రలోనే అత్యంత తీవ్రమైన మార్పును చూడబోతోందని చెప్పడం వింతగా అనిపించవచ్చు. అయినప్పటికీ, ఫార్ములా 1 మొదటిసారిగా లాండో నోరిస్ను ప్రపంచ డ్రైవర్స్ ఛాంపియన్గా పట్టాభిషేకం చేస్తున్న తరుణంలో, అది పూర్తిగా ఒక కొత్త ప్రపంచం యొక్క ముంగిట నిలబడి ఉండవచ్చు. కార్లు ఒకేలా కనిపించినా, డ్రైవర్లు చాలా వరకు మారకపోయినా నేను ఈ మాట చెబుతున్నాను. మరి ఏమి మారుతోంది చూద్దాం. ఒక కొత్త ఛాంపియన్, ఒక కొత్త జట్టు, ఒక కొత్త ప్రాధాన్యతా క్రమం నాలుగేళ్లలో మొదటిసారిగా, నంబర్ 1 రెడ్ బుల్ యొక్క ముదురు నీలం రంగుపై కాకుండా, మెక్లారెన్ యొక్క బొప్పాయి రంగుపై ఉంటుంది. లాండో నోరిస్ తన జీవితంలోని అనేక కష్ట సమయాలను అధిగమించి, నిలకడైన ప్రదర్శన కనబరిచి, 2025లో అత్యంత ఉత్కంఠభరితమైన ఛాంపియన్షిప్ ఫైనల్లో విజయం సాధించాడు. సంవత్సరాల తరబడి చర్చల తర్వాత, 1లో మళ్లీ 11 జట్లు ఉండబోతున్నాయి. క్యాడిలాక్ ఈ రంగంలోకి ప్రవేశిస్తోంది, మరియు వారు 1 యొక్క అత్యంత సుప్రసిద్ధ పేర్లైన వాల్టేరి బోటాస్ మరియు సెర్గియో పెరెజ్లను తిరిగి తీసుకువస్తున్నారు. సౌబర్ కూడా ఆడిగా రీబ్రాండ్ చేయబడుతుంది. పదేళ్లకు పైగా కాలంలోనే అతిపెద్ద నిబంధనల మార్పుతో, ఒక కొత్త ప్రాధాన్యతా క్రమం అనివార్యం. కొన్ని అగ్రశ్రేణి జట్లు అలాగే ఉంటాయి, కానీ ఒక జట్టు మిడిల్ఫీల్డ్ నుండి పైకి లేచి పోడియంల కోసం, లేదా విజయాల కోసం కూడా పోరాడే అవకాశం పుష్కలంగా ఉంది. ఆ జట్టు ఏది అవుతుందో ఎవరూ ఊహించలేరు. రేసింగ్ను మెరుగుపరచడానికి ఒక ప్రయత్నం 2021 మరియు 2025 మధ్య %ఖీ%1 యొక్క గ్రౌండ్-ఎఫెక్ట్ యుగంలో మాక్స్ వెర్స్టాపెన్ దాదాపు 60 శాతం రేసులను గెలుచుకున్నాడు, 92 రేసులలో 55 రేసులలో మొదటి స్థానంలో నిలిచాడు. ఒక సంవత్సరంలో, అతను 22 రేసులలో 19 రేసులను కూడా గెలుచుకున్నాడు, ఆధిపత్యాన్ని 1 ఎన్నడూ చూడని, బహుశా



మళ్లీ చూడలేని స్థాయికి తీసుకెళ్లాడు. కానీ ఈ యుగంలో చాలా మంది అభిమానులకు 1 "విసుగు పుట్టించేదిగా" అనిపించడానికి వెర్స్టాపెన్ ఇన్ని రేసులు గెలవడం కారణం కాదు. దానికి బదులుగా, కార్ల యొక్క బరువైన స్వభావం కారణంగా ఓవర్టేకింగ్, వీల్-టు-వీల్ రేసింగ్ మరియు వర్షంలో రేసింగ్ చేయడం - 1 యొక్క అత్యంత ఉత్తేజకరమైన అంశాలలో మూడు - చాలా కష్టంగా మారాయి. అయితే, 1 2026 మరియు ఆ తర్వాత సంవత్సరాల కోసం కార్లను చిన్నవిగా మరియు తేలికగా తయారు చేసింది. ఇది కార్లను మరింత వేగంగా స్పందించేలా చేస్తుంది మరియు డ్రైవర్లకు ఒకరికొకరు దగ్గరగా రేస్ చేసే సామర్థ్యాన్ని ఇస్తుంది. దీని దుష్ప్రభావం ఏమిటి? ఖీ1 (డ్రాగ్ రిడక్షన్ సిస్టమ్)కు వీడ్కోలు చెబుతోంది. ముందున్న కారుకు ఒక సెకను దూరంలో ఉంటే, వెనుక ఉన్న కారు కొన్ని నిర్దిష్ట జోన్లలో అదనపు వేగాన్ని పొందేందుకు ఈ సాధనం అనుమతించేది. దీనికి బదులుగా ఏమి వస్తోందికనీసం చెప్పాలంటే, కాగితంపై చదవడానికి సంక్లిష్టంగా ఉండే కొన్ని నియమాలు 2026లో ఫార్ములా 1లోకి రాబోతున్నాయి.

# మెకల్లమ్‌కు బదులు శాస్త్రి?

ఆస్ట్రేలియా గడ్డపై టెస్టుల్లో ఇంగ్లండ్ వైఫల్యాల నేపథ్యంలో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐదు టెస్టుల ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ను ఇంగ్లండ్ ఇప్పటికే కోల్పోయింది. తమ దేశంలో 'బజ్బాల్' ఆటలు చెల్లవనే రీతిలో కంగారూలు.. స్టోక్స్ బృందానికి చెక్ పెట్టి మరో రెండు మ్యాచ్లు మిగిలి ఉండగానే ట్రోఫీని తమ సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ హెడ్కోచ్ బ్రెండన్ మెకల్లమ్ ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు ఎక్కువవుతున్నాయి. ఈ విషయంపై ఇంగ్లిష్ జట్టు మాజీ క్రికెటర్ మాంటీ పనేసర్ తన అభిప్రాయాలు పంచుకున్నాడు. మెకల్లమ్ స్థానాన్ని భారత మాజీ క్రికెటర్, మాజీ హెడ్కోచ్ రవిశాస్త్రితో భర్తీ చేయాలని ఇంగ్లండ్ బోర్డుకు సూచించాడు. రవిశాస్త్రి సరైన ఆప్షన్ ఈ మేరకు.. "ఆస్ట్రేలియాను ఓడించగలిగే వ్యూహాలు రచించగల వ్యక్తి ఎవరో మీరు తెలుసుకోవాలి. ఆస్ట్రేలియా జట్టు బలహీనతలు, మానసికంగా, శారీరకంగా వారిని ఎదుర్కోవాలో తెలిసి ఉండాలి. వ్యూహాత్మకంగా వారిని దెబ్బకొట్టగలగాలి. నా అభిప్రాయం ప్రకారం.. ఇంగ్లండ్ జట్టు తదుపరి హెడ్కోచ్గా రవిశాస్త్రి సరైన ఆప్షన్" అని మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ అభిప్రాయపడ్డాడు. ఆసీస్ గడ్డపై అద్భుతాలు కాగా టీమిండియా హెడ్కోచ్గా రవిశాస్త్రి టెస్టు జట్టును విజయపథంలో నడిపించాడు. అతడి మార్గదర్శనంలో భారత జట్టు ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి, వరుసగా టెస్టు సిరీస్లు గెలిచింది. 2018-19, 2020-21 మధ్య కాలంలో ఆసీస్ను చిత్తు చేసి.. రెండుసార్లు బోర్డర్-గావస్కర్ ట్రోఫీని భారత్ సొంతం చేసుకుంది. ఇక యాషెస్ సిరీస్లో భాగంగా.. పెర్త్ వేదికగా తొలి టెస్టులో ఎనిమిది వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడింది ఇంగ్లండ్. బ్రిస్బేన్లో జరిగిన పింక్ బాల్ టెస్టులోనూ ఇదే చేదు ఫలితాన్ని చవిచూసింది. తాజాగా అడిలైడ్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో కంగారూల చేతిలో 82 పరుగుల తేడాతో చిత్తుగా సిరీస్ను కోల్పోయింది.

సూర్య www.suryaa.com

# సినిమా

# 'పతంగ్' టీమ్‌ను అభినందించిన త్రివిక్రమ్



సినీ పరిశ్రమలో నూతన టాలెంట్ ఎక్కడా కనిపించినా కొంత మంది దర్శకులు, హీరోలు ఆ టీమ్ క్రియేటివిటిని, వర్క్‌ను అభినందిస్తుంటారు. అలాంటి అరుదైన వ్యక్తుల్లో ఒకరు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఇటీవల పతంగ్ సినిమా ట్రైలర్‌ను, ఆ టీమ్ చేస్తున్నప్రమోషన్ కంటెంట్, ఆ సినిమా కాన్సెప్ట్ గురించి విని ఇంప్రెస్ అయిన త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆ టీమ్‌ను పిలిచి అభినందించడంతో పాటు టీమ్‌కు తన బెస్ట్ విషెస్ అందజేశాడు. పతంగుల పోటీ నేపథ్యంలో ఇలాంటి కాన్సెప్ట్‌తో సౌత్ ఇండియాలోనే మొదటిసారిగా మీ టీమ్ చేస్తున్న ప్రయత్నం విజయవంతం కావాలని ఆయన కోరుకున్నారు. నాకెందుకో ఈ సినిమా ఆడుతుందని అనిపిపిస్తుంది అని త్రివిక్రమ్ ఎంతో పాజిటివ్‌గా మాట్లాడటంతో పతంగ్ టీమ్ ఎంతో ఎనర్జీతో ఉంది. త్రివిక్రమ్‌ను కలిసిన వారిలో పతంగ్ హీరోలు వంశీ పూజిత్, ప్రణవ్ కౌశిక్, దర్శకుడు ప్రణీత్ పత్తిపాటి కాస్ట్యూమ్ డిజైనర్ మేఘన శేషవపురి, చిత్ర నిర్మాతల్లో ఒకరైన రిషాన్ సినిమాస్ అధినేత సంతప్ మాక, చిత్ర విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ అండ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నిఖిల్ కోడూరు తదితరులు ఉన్నారు. ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం సినిమాటిక్ ఎలిమెంట్స్, రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి. ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా , సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. పాపులర్ దర్శకుడు నటుడు గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. క్రిస్మస్ కానుకగా విడుదలైన ఈ చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మంచి రెస్పాన్స్‌ను రాబట్టుకుంది.



# 'జెట్లీ' నుంచి వెన్నెల కిషోర్ ఫస్ట్ లుక్

టాలీవుడ్ ఫేవరేట్ ద్వయం సత్య, దర్శకుడు రితేష్ రానా 'జెట్లీ'తో అలరించబోతున్నారు. మేకర్స్ ముందుగా రిలీజ్ చేసిన పోస్టర్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. క్లాప్ ఎంటర్టైన్మెంట్ చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్న జెట్లీని మైత్రి మూవీ మేకర్స్ సమర్పిస్తున్నారు. మేకర్స్ క్రిస్మస్ విషెస్ అందిస్తూ ఈ సినిమా నుంచి వెన్నెల కిషోర్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. విమానం విండో సీట్ దగ్గర వెన్నెల కిషోర్ కూర్చుని స్టైలిష్ హెయిర్‌స్టైల్‌తో కాన్ఫిడెంట్‌గా చూస్తున్న లుక్ ఆకట్టుకుంది. వెన్నెల కిషోర్ చేతిలో వున్న సినిమా సుదోకు బుక్ రితేష్ రానా మార్క్ ఫన్‌తో అలరించింది. రితేష్ రానా అద్భుతమైన నేరేషన్, క్లాప్ ఎంటర్టైన్‌మెంట్ విజన్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యాకింగ్ అన్నీ కలిసి 'జెట్లీ' అద్భుతమైన ఎంటర్‌టైనర్ కానుంది. జెట్లీతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. అజయ్ ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రితేష్ రానా గత హిట్లకు పని చేసిన కోర్ టెక్నికల్ టీం ఈ సినిమాకి వర్క్ చేస్తుంది. సంగీతం కాల భైరవ, సినిమాటోగ్రఫీ సురేష్ సరంగం, ఎడిటింగ్ కార్తిక శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైన్ నార్ని శ్రీనివాస్. రితేష్ రానా సిగ్నేచర్ ఎంటర్టైన్మెంట్. క్లెవర్ రైటింగ్, యూనిక్ క్యారెక్టర్స్‌తో జెట్లీ అలరించబోతుంది.



# 'నేను రెడీ' పాండిచ్చేరిలో సాంగ్ షూట్ పూర్తి

'నువ్విలా', 'జీనియస్', 'రామ్ లీల', 'సెవెన్' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో హవిష్, దర్శకుడు త్రినాధ రావు నక్కినతో జతకట్టారు. 'సినిమా చూపిస్తా మామ', 'నేను లోకల్', 'ధమాకా', 'మజాకా' వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన త్రినాధ రావు నక్కిన 'నేను రెడీ' చిత్రాన్ని పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తున్నారు. హర్నిక్స్ ఇండియా ఎల్.ఎల్.పి బ్యానర్‌పై నిఖిల కొనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కావ్య థాపర్ కథానాయికగా నటిస్తోంది. చిత్ర బృందం క్రిస్మస్ సందర్భంగా ఒక కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో హవిష్ చాలా హుందాగా, అదే సమయంలో ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. చక్కగా దువ్విన జుట్టు, ట్రిమ్ చేసిన గడ్డం, నల్లటి అద్దాల కళ్ళజోడు అతనికి ఒక సీరియస్ లుక్ ఇచ్చాయి. ముదురు రంగు ప్యాంటులో ఇన్ చేసిన చెక్ షర్ట్, ఐడీ కార్డు, భుజంపై వేలాడుతున్న బ్రౌన్ కలర్ ఆఫీస్ బ్యాగ్‌తో అతని లుక్ మిడిల్ క్లాస్ మ్యాన్ లా వుంది. అతని నిలబడిన తీరు యాక్షన్‌కి సిద్ధంగా ఉన్నట్లు వుంది. నవ్వులు పూయించే వినోదాత్మక చిత్రాలను అందించడంలో పేరుగాంచిన దర్శకుడు త్రినాధ రావు నక్కిన, హవిష్‌ను మల్టీ లేయర్స్ వున్న హ్యూమర్ రోల్ లో చూపిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో సుదీర్ఘ షెడ్యూల్ పూర్తి చేసుకున్న తర్వాత, చిత్ర బృందం నిన్న పాండిచ్చేరిలో హీరో హీరోయిన్ల పై చిత్రీకరించిన సాంగ్ షూట్ పూర్తి చేసింది, ఈ పాటకు విజయ్ పోలాకి మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. సాంగ్ అద్భుతంగా వచ్చింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన 'నేను రెడీ' టైటిల్ గ్లింప్స్ అద్భుతమైన స్పందనను పొంది, సినిమాపై అంచనాలను పెంచింది. బ్రహ్మానందం, శ్రీలక్ష్మి, వెన్నెల కిషోర్, మురళీ శర్మ, విటివి గణేష్ ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు.

# రెబల్ స్టార్ 'రాజే యువరాజే..'

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" టీమ్ ప్రేక్షకులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ చిత్రం నుంచి 'రాజే యువరాజే..' పాట ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ప్రోమోలో ప్రభాస్



క్రిస్మస్ పండుగ సెలబ్రేషన్స్ కోసం ఏర్పాట్లు చేయడం, చర్చికి వెళ్లి నిధి అగర్వాల్ తో ప్రేయర్ చేయించుకోవడం చూపించారు. ఈ సాంగ్ ప్రోమో ద్వారా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ విశెస్ చెప్పడం యాప్ట్ గా ఉంది. త్వరలోనే ఈ సాంగ్ ఫుల్ వెర్షన్ రిలీజ్ చేయబోతున్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్" ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. "రాజా సాబ్" రిలీజ్ కోసం రెబల్ ఫ్యాన్స్ తో పాటు వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అందాలతో హాట్ బాంబ్

ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా తోటి నటీనటుల బర్త్‌డే పార్టీలకు, పెళ్లిళ్లకు, ఇతర ఈవెంట్లకు హాజరవుతూ ఆ ఈవెంట్లలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అక్కడ తమ దుస్తులతోనే కాదు తమ అందాలతో కూడా అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఆ ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఒక బర్త్‌డే పార్టీలో సందడి చేసిన బాలయ్య బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ ఊహించని రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అటు సెలబ్రిటీలను కూడా తన అందంతో మెస్మరైజ్ చేసింది. వంశీ నందిపాటి అసలు విషయంలోకి వెళ్తే.. రకుల్ ప్రీత్ సింగ్ భర్త ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీభగ్నాని పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పలువురు సెలబ్రిటీలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు జాకీ భగ్నానీ.అలా బర్త్‌డే వేడుకకు హాజరైన ప్రగ్యా జైస్వాల్ తన అందంతో అందరిని ఒక్కసారిగా మెస్మరైజ్ చేసింది. పింక్ కలర్ మినీ షాట్ ధరించిన ఈమె.. పాపారాజీల ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. ఈమె అందాలను చూసిన అభిమానులు ప్రగ్యా అందాలతో హాట్ బాంబు పేల్చింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే తన గ్లామర్ తోనే అందర్నీ కట్టి పడేసింది ఈ ముద్దుగుమ్మ. ఈషా ఫేక్ రేటింగ్ పై బన్నీ వాస్ ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. 2014లో తమిళ్ చిత్రం విరాట్టు ద్వారా నటన రంగంలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత 2015లో తెలుగు పీరియాడికల్ డ్రామా కంచె సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుంది.. మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన ఈ సినిమాకి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఇందులో ప్రగ్య కట్టు బొట్టుతో అందరి దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో అత్యుత్తమ నటన కనబరిచినందుకు గాను ఉత్తమ నూతన నటి విభాగంలో గద్దర్ అవార్డును దక్కించుకుంది. అలాగే సౌత్ ఫిలింఫేర్ అవార్డు కూడా లభించింది. తెలుగులో మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అటు హిందీ రంగ ప్రవేశం చేసింది. అక్కడ టిటూ ఎంబీఏ అనే సినిమాతో బాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది. తెలుగులో నక్షత్రం , ఆచారి అమెరికా యాత్ర వంటి చిత్రాలలో నటించినా పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ బాలకృష్ణ హీరోగా వచ్చిన అఖండ సినిమాతో ఊహించని పాపులారిటీ లభించింది. అంతేకాదు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కూడా రికార్డు సృష్టించింది. ఈ చిత్రం తర్వాత వరుస అవకాశాలు వస్తాయనుకున్నారు కానీ పెద్దగా ఈమెకు అవకాశాలు తలుపు తట్టలేదు.



# స్ట్రీమింగ్‌కి రెడీ అయిన "సంతాన ప్రాప్తిరస్తు"

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా ఓటీటీ వేది కలపై ప్రేక్షకులకు మరింత రీచ్ అవుతోంది. ఈ నెల 19వ తేదీ నుంచి అమోజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్ స్టార్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రేక్షకాదరణతో జియో హాట్ స్టార్ లో తెలుగు మూవీస్ లో నెం.1 ప్లేస్ లో, అమోజాన్ ప్రైమ్ వీడియోలో టాప్ 10 ఇండియన్ మూవీస్‌లో "సంతాన ప్రాప్తిరస్తు" ట్రెండింగ్ అవుతుండటం విశేషం. మంచి కంటెంట్ ఉన్న సినిమాకు థియేటర్స్ లోనే కాదు ఓటీటీల్లోనూ రెస్పాన్స్ బాగుంటుందని చెప్పేం దుకు "సంతాన ప్రాప్తిరస్తు" టాప్‌లో ట్రెండ్ అవడమే ప్రూఫ్‌గా నిలుస్తోంది. వినోదంతో పాటు ఒక మంచి సందేశాన్ని "సంతాన ప్రాప్తిరస్తు" అందించింది. మేల్ ఇన్ ఫెర్టిలిటీ వంటి సెన్సిటివ్ అంశాన్ని ఎంచుకుని ఎలాంటి అసభ్యత లేకుండా ప్రేక్షకులు సకుటుంబంగా చూసేలా ఈ సినిమాను దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించడంపై ప్రశంసలు వస్తున్నాయి. 2025లో రిలీజైన మంచి కంటెంట్ ఉన్న చిత్రాల్లో ఒకటిగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నిలిచింది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్‌టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించారు. కల్యాణ్ రాఘవ్ డైలాగ్స్, అజయ్ అరసాడ మ్యూజిక్ ఈ సినిమాకు ఆకర్షణగా నిలిచాయి. వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, హర్షవర్ధన్ ఇతరకీ రోల్స్‌లో ఆకట్టుకున్నారు.




# జనవరి 1న 'గత వైభవం'

గ్రాండ్ ఫాంటసీ విజువల్ వండర్ 'గత వైభవం' గత నెలలో కర్ణాటక వ్యాప్తంగా థియేటర్లలో విడుదలై భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎస్ఎస్ దుష్యంత్, ఆషిక రంగనాథ్ నటించిన ఈ చిత్రానికి సునీ దర్శకత్వం వహించడమే కాకుండా, దీపక్ తిమ్మప్పతో కలిసి ఈ ప్రాజెక్ట్‌కు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. సర్వేగర సిల్వర్ స్క్రీన్స్‌తో కలిసి సునీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు గ్రాండ్‌గా తెలుగులో విడుదల కావడానికి సిద్ధమవుతోంది. కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నేతృత్వంలోని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రాన్ని జనవరి 1న తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది. ఇది న్యూ ఇయర్‌కి స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనుంది. ఈ అనౌన్స్మెంట్‌ని ఒక అద్భుత మైన పోస్టర్ ద్వారా రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో చూపించినట్లుగా కథ నాలుగు విభిన్న కాలాలలో సాగుతుంది. కన్నడ వెర్షన్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, తెలుగు ప్రేక్షకులలో అంచనాలు భారీగా పెరిగాయి. పండుగ లాంటి నూతన సంవత్సర విడుదల ఈ చిత్రంపై ఉన్న ఉత్సాహాన్ని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో శివకుమార్, ఉల్లాస్ హైదర్, రఘు మైసూర్ అందించిన ప్రొడక్షన్ డిజైన్‌తో పాటు, భారీ నిర్మాణ విలువలు ఉన్నాయి. విలియం జె. డేవిడ్ సినిమాటోగ్రఫీని అందించగా, జుడా శాండీ అందించిన సంగీతం కథలోని భావో ద్వేగ, పౌరాణిక అంశాలను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044